బాధిత కుటుంబానికి ఏఎస్ఐ ఆర్థికసాయం



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పిట్టేల శేఖర్ మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబాన్ని కాళేశ్వరం ఏఎస్ఐ రాజేశం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకుడు పోచయ్య, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

మంగళవారం 18 జులై 2023

పలిమల మండలంలో న్యాయ విజ్ఞాన సదస్సు



నవతెలంగాణ-మహదేవపూర్

పలిమల మండలంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీస్ అథారిటీ జిల్లా సెక్రటరి కె జయరాంరెడ్డి పాల్గొని స్కూల్ పిల్లలకు బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం జయరాంరెడ్డిని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ సన్మానించారు. జిల్లా జూనియర్ సివిల్ జడ్జి ఎస్ రామచందర్ రావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎదులపురం శ్రీనివాస్, ఎస్సై సురేందర్ రెడ్డి కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సీఐ కిరణ్, జయశంకర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరతి పోషన్న, మహదేపూర్ మండల ఇన్‌చార్జి ఆన్కారి అశోక్, బోనాల మధు, బొగ్గుల నాగరాజ్, మస్క శంకర్, బల్ల సంపత్, నిన్నెలా రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

కూలిపోయిన నేషనల్ హైవే-163 డ్రైనేజీ పైకప్పు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో పోలిస్ స్టేషన్ ప్రాంతంలో 163వ జాతీయ రహదారి సైడ్ డ్రయిన్ పైకప్పు గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిని ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో పోలిస్ స్టేషన్ సమీప వీధిలో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. జాతీయ రహదారి అధికారులు వెంటనే ఈ ప్రాంతాన్ని గుర్తించి మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. రాత్రి వేళలో కొత్తవారు వస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని, ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోకముందే అధికార యంత్రాంగం స్పందించి యుద్ధ ప్రాతిపదికన పైకప్పు మరమ్మతులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రాంతం పోలిస్ స్టేషన్ పక్కనే ఉండడం వల్ల పోలీసులు కూడా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి గుత్తేదారు తో పని పూర్తి చేయించాలని పేర్కొంటున్నారు.



పెరిగిన వరద ప్రవాహం...మేడిగడ్డ బ్యారేజీ 35గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహదేవపూర్

ఎగువన కురుస్తున్న వర్షాలతో జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు వారం రోజులుగా 36 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఆదివారం కొంతమేరకు వరద ప్రవాహం తగ్గడంతో మేడిగడ్డ బ్యారేజీ 22గేట్లు ఎత్తి నీటిని కిందకు విడుదల చేశారు. కాగా సోమవారం మేడిగడ్డ బ్యారేజీకి 109973 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో 35 గేట్లు తెరిచి 96162 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా 8472 క్యూసెక్కుల నీటిని అన్నారం బ్యారేజీకి తరలిస్తున్నారు. మేడిగడ్డలో 98.10టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. అన్నారం బ్యారేజీకి ఎగువనుండి 9246 క్యూసెక్కుల నీరు రావడం కన్నెపల్లి పంప్ హౌజ్ ద్వారా8472 క్యూసెక్కుల నీరు వచ్చి చేరడంతో మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు జలకళను సంతరించుకున్నాయి.





15 అడుగులకు చేరిన లక్నవరం చెరువు నీటిమట్టం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని రైతులకు వరప్రదాయిని లక్నవరం చెరువు నీటిమట్టం సోమవారానికి 15 అడుగులకు చేరింది. ఈ చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం 33 అడుగులు కాగా ప్రస్తుతం 15 అడుగులకు చేరుకున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలుపుతున్నారు. వర్షాలు ఇంకా కొనసాగుతున్నందున వరద ప్రవాహంతో నీటిమట్టం పెరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు అంటున్నారు. మరో మూడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ప్రకటనతో మరింత నీరు చేరుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరో పది అడుగుల నీరు చేరితే వర్షాకాలం పంటకు ఢోకా ఉండదని అభిప్రాయపడుతున్నారు. గత కొద్ది రోజుల క్రితం ఈసారి చెరువు నిండుతుందా నిండదా అన్న బెంగతో ఉన్న రైతులు ఇప్పుడు ఒకింత సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం కూల్‌గా ఉండడం దానికి తోడుగా వర్షాలు పడుతుండడంతో ఎలాగైనా చెరువులోకి నీరు వచ్చి చేరుతుందన్న ఆశతో రైతాంగం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే దెయ్యాల వాగు, గుండ్ల వాగు పరివాహక ప్రాంతాల్లో వాగులు ఒర్రెల వెంట బోరు బావుల వెంట రైతులు వరినాట్లను ప్రారంభించారు. ఈసారి కూడా చెరువు నిండుతుందన్న ధైర్యంతో రైతులు ఉన్నారు.

మూడు పంటలా... మూడు గంటలా.. రైతులు ఆలోచించాలి

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి : బీఆర్ఎస్



నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో మూడు పంటలకు ఉచితంగా 24 గంటలు ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలో .. మూడు గంటలు మాత్రమే విద్యుత్ ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ పరిపాలన కావాలో రైతులు తేల్చుకోవాలని ఆలోచించుకుని కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కోరారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి అధిక ప్రాధాన్య తీస్తున్నారని, 24 గంటల విద్యుత్తు, రైతుబంధు, బీమా అమలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు శిష్యరికంలో పనిచేస్తున్న రేవంత్ రెడ్డి వ్యవసాయానికి కేవలం 3గంగల విద్యుత్ మాత్రమే అవసరమని అనడం విడ్డూరమని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా చెరువులు, చెక్ డ్యాములు నింపి తెలంగాణ సస్యశ్యామలం చేశారని అన్నారు. 46సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. రాత్రిపూట ఇచ్చిన విద్యుత్ షాక్ తో, పాము కార్డుతో వేలాది మంది రైతులు చనిపోయారని వారి కుటుంబాలను ఆదుకునే దిక్కు లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్రంలో 1, 52,000 మందికి కేసీఆర్ పోడుపట్టాలిచ్చాడని అన్నారు. ఎమ్మెల్యే సీతక్క తల్లిదండ్రులకు కూడా పోడు పట్టాలు ఇచ్చామని అన్నారు. రాష్ట్రంలో మూడువేల 146 తండాలను గ్రామపంచాయతీ భవనాల కోసం ఒక భవనానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. కాంగ్రెస్ నేతలు పిచ్చి వేలాపన చేస్తే పుట్టగతులు ఉండవని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. రైతు వేదిక మండల అధ్యక్షులు తేల శ్రీనివాస్, జెడ్పీటీసీ లూనావత్ ప్రియాంక, పీఏసీఎస్ చైర్మన్ నాయని రంజిత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లూనార్ అశోక్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సుధాగాని మురళి, కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్, సర్పంచ్ కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం

గూడూరు : బీఆర్ఎస్ అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరి ని నిరసిస్తూ గూడూరు మండలం వడ్డరిగూడెం రైతు వేదికవద్ద ఏర్పాటు రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు 24 గంటల కరెంటు దండగా అని కాంగ్రెస్ నాయకులు అనడం ఎంత వరకు న్యాయమని అన్నారు. రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, స్టేట్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, మండల అధ్యక్ష కార్యదర్శులు వేం వెంకటకష్ణ రెడ్డి, నుకల సురేందర్, వైస్ ఎంపీపీ అరే వీరన్న, వేణుగోపాల్ రెడ్డి, కటర్ సింగ్, శోభన్ రెడ్డి, ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు బోడ కిషన్, కో అప్షన్ రహీం పాషా, రామన్ననాయక్, తదితరులు పాల్గొన్నారు.



210 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నలుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ- శాయంపేట

నిరుపేదలకు సబ్సిడీపై అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్ కు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. సీఐ కథనం ప్రకారం... మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన పోలేపల్లి శ్రీనివాసరెడ్డి పౌల్ట్రీ ఫారం ఆవరణంలో రేషన్ బియ్యం డంపు చేసి ఉండగా, వాటిని లారీలో తరలిస్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా, 210 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమైంది. రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వరంగల్ పట్టణానికి చెందిన చుంచు నాగరాజు, మాశెట్టి భాస్కర్, ఝాలావర్ జిల్లా కాన్పురియా గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మీనా లాల్‌చంద్‌లను అదుపులోకి తీసుకొని లారీని, రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

రైతుల ఉసురు పోసుకున్న ఏ ప్రభుత్వమూ నిలువ లేదు

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య



నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తెచ్చిన బీజేపి మోడీ వెనక్కి తీసుకోని రైతులకు క్షమాపణ చెప్పాడని, వ్యవసాయం దండగన్న టీడీపీ రాష్ట్రంలో లేకుండా పోయిందని, ఇప్పుడేమో రైతులకు మూడు గంటల కరెంటు కావాలని చంద్రబాబు తొత్తు, కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి, రైతులకు వ్యతిరేకంగా మాట్లాడినా, రైతుల ఉసురు పోసుకున్న ఏ ప్రభుత్వమూ నిలువలేదని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అన్నారు. సోమవారం మండలంలోని శివునిపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగానికి అందిస్తున్న 24గంటల ఉచిత నాణ్యమైన కరెంటుతో మూడు పంటలు కావాలా ? కాంగ్రెస్ పార్టీ ఇస్తానంటున్న మూడు గంటల కరెంటు కావాలా ? రైతులు ఆలోచించాలని అన్నారు. రాష్ట్ర రైతాంగాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత కరెంటు, రైతు భీమా, రైతు బంధు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులపట్ల అక్కసుతో ఓర్వలేక చేస్తున్న విమర్శల్ని ఖండిస్తున్నామన్నారు. భస్మాసుర అస్త్రంలా రేవంత్ తోనే కాంగ్రెస్ కనుమరుగమవుతుందని అన్నారు. ఉచితాలు మాట్లాడిన రేవంత్ ఆమాటల్ని బేషరతుగా వెనక్కి తీసుకోవాలని రేవంత్ చేసిన తప్పుడు వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ బాధ్యతగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రంలో తిరుగనివ్వమని, ప్రతిఘటించేందుకు సమయం ఆసన్నమైందని అన్నారు. జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖాగట్టయ్య, కో ఆర్డినేటర్ ఆకుల కుమార్, సర్పంచ్ సురేష్‌కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, తోట వెంకన్న, నాగరబోయిన శ్రీరాములు, ఏఎంసి వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, డైరెక్టర్లు సరిత, ఎంపిటిసి దయాకర్, గుర్రం రాజు, తోట సత్యం, గుర్రం శంకర్, చిక్కుడు రమేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మూడు గంటలా... మూడు పంటలా.. తేల్చాలి

రెడ్ కో చైర్మన్ వై సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మూడు గంటల విద్యుత్తు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ మూడు పంటలకు సరిపడా ఉచిత విద్యుత్తు ఇస్తామన్న బీఆర్ఎస్ పార్టీ కావాలా రైతులు ఏదో ఒకటి తేల్చాలని రాష్ట్ర రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూపాలపల్లి ములుగు జిల్లాల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా సతీష్‌రెడ్డి హాజరై మాట్లాడారు. నాటి తెలంగాణ పరిస్థితి ఏంటి నేటి తెలంగాణ పరిస్థితి ఏంటి అని ఒకసారి చూసుకుంటే ఎంతో అభివృద్ధి సాధించామని అన్నారు. ములుగు నియోజకవర్గంలో 15వేల మందికి పోడు భూముల పట్టాలు ఇచ్చినట్టు చెప్పారు. రాష్ట్రం ఏర్పడ్డ మొదట్లో ఏడు వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి మాత్రమే ఉండేదని నేడు 18 వేల మెగావట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసుకుంటున్నామని మన ప్రగతికి ఇదో నిదర్శనం అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అమెరికా తర్వాత స్థానంలో ఉందని, ఒకప్పుడు 50 వేల ఇండస్ట్రీస్ తోని ఉంటే ఇప్పుడు మూడు లక్షల కోట్ల ఆదాయం ఇండస్ట్రియల్ పరంగా అభివృద్ధి అయ్యాయని అన్నారు. ఒకప్పుడు విద్యుత్తు రైతులు పోరాటాలు చేస్తే హైదరాబాదు నడిబొడ్డున రైతులను కాల్చి చంపిన చరిత్ర ఇతర పార్టీలదని అన్నారు. లక్నవరం చెరువుకు దేవాదుల, ఎస్సారెస్పీ నీటిని తరలించేందుకు ప్రణాళికలు రూపొందించామని అన్నారు. సంబంధిత కలెక్టర్‌తో మాట్లాడి చర్చించామని అన్నారు.



రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

ములుగు జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

మూడు ఎకరాలకు మూడు గంటల విద్యుత్తు సరిపోతుందన్న రేవంత్‌రెడ్డి రాష్ట్ర రైతాంగానికి క్షమాపణ చెప్పాలని ములుగు జిల్లా జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. రేవంత్ వ్యాఖ్యల్ని సమర్థించిన ఎమ్మెల్యే సీతక్క ములుగు రైతాంగానికి సమాధానం చెప్పాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డికి వ్యవసాయంపై అవగాహన లేకనే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. అనంతరం ఎంపీపీసూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాటలను ఆ పార్టీ నాయకులే ఖండిస్తున్నారని అన్నారు. లక్నవరం చెరువు సమస్యలను పరిష్కరించాలని కాలువ మరమ్మతులను పూర్తి చేయాలన్నారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్, ఎంపీటీసీలు ఆలూరి శ్రీనివాసరావు, స్వరూప, రైతుబంధు జిల్లా సభ్యులు లాకావత్ మమత, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్లు బొల్లం ప్రసాద్, శ్రీనివాసరావు, చందులాల్ పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెంచిన నిత్యవసర ధరలు తగ్గించాలి

ఐద్వా ఆధ్వర్యంలో కూరగాయల దండలు ధరించి నిరసన

నవతెలంగాణ - మట్టెవాడ

కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టినప్పటి నుండి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతూనే ఉందని, పేదవారు తినే కూరగాయలు నిత్యవసరాలపై ఆ భారం పడిందని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు రంగరాజు విజయ అన్నారు. సీపీఐ(ఎం) రామన్నపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర ధరలు, కూరగాయల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రామన్నపేట బొమ్మ నుండి కుంటి భద్రయ్య గుడి వరకు మహిళలు కూరగాయల దండలను మెడలో వేసుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిన ప్రభుత్వాలు ఇప్పుడు పప్పులు, కూరగాయలు ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెంచడం అన్యాయమని అన్నారు. 50 రూపాయల పెట్రోల్ రూ.110 చేశారని, రూ.400 గ్యాస్ 1200 చేశారని, కందిపప్పు, పెసరపప్పు, మినపప్పు, జీలకర్ర, నూనెల ధరలు పేదవాడికి అందనంత ఎత్తుకు చేరుకున్నాయని ఆవేదన చెందారు. టమాట రూ.120 మిర్చి రూ.200కి పెరిగితే రోజు రూ.200 కూలితో జీవించే పేదలు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. కెసిఆర్ మోడీ దొంగల పాలనతో పేదల పరిస్థితి అత్యంత దుర్భరంగా తయారైందని అన్నారు. పెంచిన ధరలను తగ్గించకుంటే మహిళలోకం ఆందోళనలతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా అధ్యక్షులు నల్ల రేణుక, రాజేశ్వరి, ఇందిరా, రాజమ్మ, తాటికాయల బేబీ, హేమలత, ఐమా, రేష్మ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : యూటీఎఫ్

నవతెలంగాణ-మహబూబాబాద్/హనుమకొండ/జనగామ

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ అధ్యక్షతన దశలవారీ పోరాటంలో భాగంగా సోమవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నిరసన దీక్షను నిర్వహించారు. ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధిక సంఖ్యలో సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు ఏర్పాటు చేసి ఆరేళ్ల గడిచిన స్వంత భవనాలు నిర్మించలేదని అన్నారు. ఉపాధ్యాయులను తగినంత మందిని నియమించకపోవడంతో ఉపాధ్యాయులపై భారం పడుతోందన్నారు. బోధనేతర పనులతో మానసిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రం లోని అన్ని రకాల గురుకులాల సొసైటీలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి ఏకరూప పరిపాలనా అమలు చేయాలన్నారు. గురుకుల పాఠశాలలో కేర్ టేకర్లను, డిప్యూటీ వార్డెన్ లను నియమించి నైట్ డ్యూటీ నుండి మినహాయించాలని కోరారు. అన్ని గురుకాలలో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని అన్నారు. తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ప్రతి పాఠశాలలో ఏఎన్ఎం పోస్టులు మంజూరు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం, గెస్ట్ టీచర్లుగా పని చేస్తున్న వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. టీఆర్టీ నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆగస్ట్ 5 న చలో హైదరాబాద్ చేపట్టి మహాధర్నా నిర్వహిస్తామని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, ఉపాధ్యక్షురాలు ఎస్ స్వప్న, మహబూబాద్ కురవి మండలాల బాధ్యులు జి సంజీవ, బాలు నాయక్, ప్రవీణ్ కుమార్, ప్రసాద్, రఘురాం, రవికుమార్, సురేష్, హరి నాయక్, రాంజీ, లక్ష్మయ్య బాబు, వెంకటేశ్వర్లు, రాజయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు







పని భారం తగ్గించాలి : చావా రవి

రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో ఏకరూప పాలన అమలు చేయాలని గురుకుల ఉపాధ్యాయులపై మానసిక, బోధనేతర పనుల భారం తగ్గించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ ఏకాశిలపార్కు యూటీఎఫ్, వరంగల్, హనుమకొండ జిల్లా శాఖల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నిరసన దీక్షలు చేపట్టారు. దీక్షలను రాష్ట్ర కార్యదర్శి కె. సోమశేఖర్, ఐక్య గురుకుల కన్వీనర్ డి.ఎల్లయ్య ప్రారంభించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల అధిక సమయాలు విధి నిర్వహణ చేస్తున్నందున పారిటీ స్కేల్స్ అమలు చేయాలని, హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్ పోస్టులను గ్రేడ్ వన్‌గా అప్గ్రేడ్ చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ నియామకాల్లో 100శాతం, జేఎల్, పీజీటీ నియామకాల్లో 70శాతం ఇన్ సర్వీస్ పదోన్నతుల కోటగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ మాట్లాడుతూ కాంట్రాక్టు, గెస్ట్ ,పార్ట్ టైం, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే ఇవ్వడంతో పాటు 12 నెలల వేతనం చెల్లించాలని, కోరారు. పీఓ2018 కనుగుణంగా ఉపాధ్యాయుల గ్రీవెన్స్ అన్నింటిని సానుకూలంగా పరిష్కరించాలని, తదితర డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. యూటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ ప్రధాన కార్యదర్శి బద్దం వెంకటరెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎం సదాశివరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెండెం రాజు జిల్లా కార్యదర్శిలు మేకిరి దామోదర్, డి కిరణ్ కుమార్,సి సుజన్ ప్రసాద్, పి. కుమారస్వామి, పాక శ్రీనివాస్, ఎండీ స్టాలిన్, లింగారావు, సీఎస్ఆర్ మల్లిక్, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. సోమవారం జనగామ జిల్లా కలెక్టరేట్ వద్ద యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ధర్నా నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా చావా రవి హాజరై మాట్లాడారు. గురుకుల విద్యార్థులు సాధించిన విజయాల వెనుక ఉపాధ్యాయుల శ్రమ, అంకితభావం అంతర్లీనంగా ఉందన్నారు. వారి శ్రమను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరముందని అన్నారు. విద్యార్థుల మెస్ చార్జీలు 25 శాతం పెంచుతూ ప్రభుత్వంఉత్తర్వులివ్వాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే మార్గమని చెప్పారు. ఉపాధ్యాయుల శ్రమకు తగిన వేతనం గానీ, కష్టానికి తగిన గుర్తింపుగానీ లభించటం లేదన్నారు. నిర్వహణలో ఏమాత్రం తేడావచ్చినా కఠిన శిక్షలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే ఆగస్ట్ 5న రాష్ట్రస్థాయిలో పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రకార్యదర్శి కె.రంజిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, జిల్లా ఉపాధ్యక్షులు మంగు జయ ప్రకాష్, సోషల్ వెల్ఫేర్ బాధ్యులు చంద్రశేఖర్, వేణుమాధవ్‌రావు, కిషన్, కృష్ణ, వేదాంత చారి,చారి జిల్లా కార్యదర్శులు శ్రీహరి, 50మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

62 కిలోల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-కాజీపేట

అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన సోమవారం కాజీపేట రైల్వే జంక్షన్‌లో చోటు చేసుకుంది. కాజీపేట జీఆర్పీ సీఐ రామ్మూర్తి తెలిపిన వివరాల మేరకు కాజీపేట రైల్వే జంక్షన్‌లో జీఆర్పి, ఆర్పిఎఫ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. మూడవ నెంబర్ ప్లాట్‌పారంపై ఇద్దరు వ్యక్తులు అనుమానంగా కనిపించగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. వారి వద్ద 31 గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. నిందితులు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సక్రజిత్ ప్రధాన్, ఆజాద్ తంతిలుగా గుర్తించి వారి నుంచి సుమారు 62 కిలోల గంజాయి స్వాధీన పరుచుకొని రిమాండ్‌కు తరలించినట్టు జీఆర్పీ సీఐ రామ్మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్‌సీఐ సంజీవరావు, ఎస్సై చింత పరశురాములు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ను విమర్శించేస్థాయి బీఆర్ఎస్‌కు లేదు'

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి బీఆర్ఎస్‌కు లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తీసు కువచ్చింది, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. సోనియమ్మ దయ వల్లనే కేసీఆర్ కుటుంబానికి పదవులు వచ్చాయని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, తదితర అనేక సంస్కరణలు తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే రైతు రుణమాఫీ ఎప్పుడు చేస్తారో చెప్పాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వలన మన లక్నవరం చెరువులోకి ఎన్ని క్యూసెక్కుల నీరుని ఇచ్చారో చెప్పాలని అన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుందో, లేదో రైతులను అడగాలని, అంతేకాని రైతులకోసం ఏర్పాటు చేసిన రైతు వేదికల్లో, బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు చేరి వారికి వారే తీర్మానాలు రాసుకోవడం సిగ్గు చేటన్నారు. సీతక్క పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని ఎన్ని పోరాటాలు చేశారో ప్రజలకు తెలుసని, నేడు బీఆర్ఎస్ మాయమాటలు చెబితే వినే పరిస్థితిలో రైతులు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ లా లక్ష్మి - జోగా నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జంపాల చంద్రశేఖర్, తండా కృష్ణ, గోగు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన బండి అపర్ణ నరాల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. మెరుగైన వైద్యం కోసం రూ.లక్షల్లో ఖర్చువుతాయని వైద్యులు సూచించడంతో జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకపోవడంతో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.1.50 లక్షల ఏల్‌ఓసిసీ మంజూరు చేయించారు. మంజురైన ఏల్‌ఓసిసీ హైదరాబాద్ హెల్త్ టీం సభ్యులు సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు.



నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
మంగళవారం 18 జులై 2023

ప్రమాదాలకు గురైన కార్మికులకు అవగాహన

నవతెలంగాణ-గణపురం

తరచు ప్రమాదాలకు గురైన సింగరేణి కార్మికులకు సోమవారం ఓసిత్రీ లో అవగాహన కల్పించారు. నా భద్రత నా బాధ్యత-నాభద్రతే నా కుటుంబ భద్రత అనే నినాదంతో గని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదలను దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ కమిటీ సభ్యులు సంయుక్తంగా విధులు నిర్వహించే క్రమంలో తీసు కోవాల్సిసిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదలలో హెల్మెట్ యొక్క వినియోగం, వాటి వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈకార్యక్రమంలో సంక్షేమాధికారి సాయిక్రిష్ణ, మేనేజర్ రాంబాబు, పిట్ సెక్రటరీ శంకర్, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.





దండు రమేష్‌కు సేవారత్న అవార్డు ప్రధానం
హైకోర్టు విశ్రాంత జడ్జీ జస్టిస్ చంద్రకుమార్ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన దండు రమేష్‌కు సేవారత్న అవార్డ్ లభించింది. సామాజిక సేవలో భాగంగా ఆయన సేవలు ప్రశంసనీయమని హైకోర్టు విశ్రాంత జడ్జీ జస్టిస్ చంద్రకుమార్ పేర్కొన్నారు. సర్వేజన సుఖినోభవంతు వారు నిర్వహించిన 6వ వార్షికోత్సవం సందర్భంగా విశిష్ట పురస్కారాలలో సామాజిక సేవా రంగంలో దండు రమేష్ చేస్తున్న సేవలను గుర్తించి హైదరాబాద్ లోని సుందరయ్య కళా నిలయంలో సోమవారం "సేవారత్న పురస్కారం-2023"తో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిని ఎంపికచేసి విశిష్ట ప్రతిభా పురస్కారాలు అందించడం జరిగిందన్నారు. అందులో భాగంగా దండు రమేష్ భూపాలపల్లి ప్రాంతంలోని రైతులకు, దళితులకు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. రమేష్ సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించామన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ వినియోగదారుల మండలి అధ్యక్షుడు మాందాడి కృష్ణారెడ్డి, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దేవాజ్ఞశర్మ,కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యురాలు ఎస్‌పి భారతి, కేంద్ర సెన్సార్ బోర్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.కృష్ణ, అదిశేషు, సర్వేజనసుఖినో భవంతు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సూర్యనారాయణ, సూర్యతేజ సుబ్రాంత్, పలువురు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.



చెత్తను ప్రవేట్ లేబర్‌తో తొలగింపు
అడ్డుకున్న పారిశుద్ధ్య కార్మికులు
కార్మికులకు నచ్చచెప్పిన సర్పంచ్ రామ్మూర్తి

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం మండల కేంద్రంలో 12వ రోజు గ్రామపంచాయతీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న క్రమంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి అశోక్ ప్రైవేట్ లేబర్ ద్వారా చెత్తను శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టారు. ఈవిషయం తెలుసుకున్న పారిశుద్ధ్య జేఏసీ కార్మికులు ప్రైవేట్ లేబర్ చేస్తున్న పనిని అడ్డుకోవడం జరిగింది. దీంతో పంచాయతీ కార్యదర్శి, కార్మికులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈక్రమంలో కార్యదర్శి అశోక్ సోమవారం పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కార్మికుల వద్దకు వచ్చి గ్రామంలో పారిశుధ్యం పేరుకు పోయిందని చెప్పినప్పటికీ వినలేదు. దీంతో స్థానిక సర్పంచ్ ఈసం రామ్మూర్తి అక్కడికి చేరుకొని కార్మికులతో మాట్లాడి మీరు చేస్తున్న ధర్నాకు మా యొక్క సహాయసహకారాలు ఉంటాయని, ఇక మీద లేబర్‌ని పెట్టడం జరగదని వారికి సర్ది చెప్పి గొడవ సర్దుమణిగేలా చేశారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ గత 12 రోజులుగా 51 మల్టీపర్పస్ వర్కర్ల జీఓను రద్దు చేయాలని, ఇతర న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. తాము ధర్నా చేస్తున్న క్రమంలో ప్రైవేట్ లేబర్‌ని పిలిచి పనిచేయించడం ఇది సరైనది కాదని, ఎన్నో సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో కష్టాలను ఓర్చుకొని పనిచేస్తున్న తమకు ప్రజలు, నాయకులు, అదికారులు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జీపీ కార్మికులు వెంకన్న, మినాజ్, శ్రీనివాస్, లాలు, రాంబాబు, లక్ష్మి, సమ్మక్క, ప్రయణ్, లక్ష్మి నారాయణలు పాల్గొన్నారు.

జనసేన పార్టీ మండల అధ్యక్షుడిగా రాజశేఖర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



తెలంగాణలో జనసేన పార్టీని ప్రజల్లోకి బలోపేతం చేయడానికి అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు మహ దేవ్‌పూర్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా కాల్వ రాజ శేఖర్‌ను నియమిస్తున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో మంథని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాయ రమేష్ తెలిపారు. తమ నియమాకానికి సహకరించిన కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, పార్టీ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, తెలంగాణరాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, మంథని నియోజకవర్గం ఇంచార్జ్ మాయ రమేష్‌లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. మహాదేవపూర్ మండలంతో పాటు మంథని నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని కాల్వ రాజశేఖర్ ఈసందర్భంగా తెలిపారు.



జీపీ కార్మికుల వినూత్న రీతిలో భారీ ర్యాలీ

నవతెలంగాణ- తాడ్వాయి

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ముందు గ్రామపంచాయతీ కార్మికులు జాక్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 13వ రోజుకు చేరుకుంది. గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు బండారి బుజ్జిబాబు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో కార్మికులు డప్పుచప్పులతో భారీ ర్యాలీ నిర్వహించి వినూత్నమైన రీతిలో నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల కార్యదర్శి జవ్వాజి కాంతారావు, సీనియర్ నాయకులు వంగరి పుల్లయ్య, షేక్‌హుస్సేన్, సుతారి సూరయ్య, దబ్బకట్ల నారా యణ, మండలంలోని 18గ్రామపంచాయతీలకు సంబంధించిన జిపి కార్మికులు పాల్గొన్నారు.

రాహుల్‌ది షో..పుటప్, రేవంత్.. ఓ బ్రోకర్..

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

'రాహుల్‌కు వ్యవసాయం తెలియదు.. షో పుటప్ చేస్తున్నాడు' .. 'రేవంత్‌రెడ్డి, నువ్వో బ్రోకర్‌వి.. పైరవీకారువి.. రైతు బిడ్డవు కావు.. ఎన్నడూ వ్యవసాయం కూడా చేయలే.. ' అని రాష్ట్ర పంచాయతీరాజ్‌చ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం సాయంత్రం హన్మకొండ ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. రేవంత్‌రెడ్డి మాటలను రైతులందరూ ఖండిస్తున్నారన్నారు. టిడిపిలో వున్నప్పుడు నాతో కలిసి పనిచేసిన నీవు కాంగ్రెస్ హయాంలో అసెంబ్లీలో, బయట ఎండిన వరి చేన్లను, మొక్కజొన్న కర్రలను పట్టుకొని ధర్నాలు చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. కరెంటు కోతలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎన్ని సార్లు నీవు నిలదీశామో అసెంబ్లీ రికార్డులను తెప్పించుకొని చూడాలని హితవు పలికారు. పదేండ్ల కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలపై ధర్నాలు చేయని రోజుందా ? అని ప్రశ్నించారు. వైఎస్ సిఎంగా వున్నప్పుడు హరీశ్‌రావు మా తెలంగాణ మాకు కావాలని అడిగితే, వైఎస్ ఇప్పుడిచ్చే 7 గంటల కరెంటు కూడా తెలంగాణకు ఉండదని, విద్యుత్తు అంతా ఆంధ్రాలోనే ఉత్పత్తి అవుతుందని చెప్పలేదా ? అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడితే విద్యుత్తే కాదు, నీరు కూడా రాదని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

సిఎంగా కిరణ్‌కుమార్ రెడ్డి వున్నప్పుడు తెలంగాణలో కరెంటు వైర్లపై బట్టలు ఆరేసుకోవాలని ఎద్దేవా చేయలేదా ? అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తున్నామన్నారు. ఏపిలో నేడు విద్యుత్ సరఫరా పరిస్థితి ఘోరంగా వుందన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి వ్యవసాయం గురించి తెలియదని, కేవలం షోపుటప్ చేస్తున్నాడని మంత్రి ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును రూ.80 వేల కోట్లతో కడితే రూ.1 లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడమే రాహుల్‌కు అవగాహన లేదని చెప్పడానికి నిదర్శనమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగు పెరిగిందని, భూగర్భజలాలు పెరిగాయన్నారు. కాంగ్రెస్ పాలనలో వున్న రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నారా ? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలోని మన పొరుగున వున్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కేవలం 5-6 గంటలపాటు మాత్రమే విద్యుత్తు సరఫరా చేస్తున్నారన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో రైతులకు కేవలం రూ.2 వేలే ఇస్తున్నారనా, మన రాష్ట్రంలో రైతుబంధు కింద ఇప్పటి వరకు రూ.72 వేల కోట్లు పంపిణీ చేశామన్నారు. రైతాంగాన్ని నాశనం చేసిందే కాంగ్రెస్‌పార్టీనన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో ఎకరా భూమి రూ.కోటి పలుకుతుందన్నారు. కేసీఆర్ దయ వల్లే రైతురాజ్యం వచ్చిందన్నారు. ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్‌పార్టీ క్షమాపణలు చెప్పేంత వరకు వదిలేది లేదని మంత్రి స్పష్టం చేశారు. ముక్కు నేలకు రాసేంత వరకు వదలమన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎస్సారెస్పీ కాలువలను 20 ఏండ్లు తవ్వారన్నారు. మహారాష్ట్రలో అక్రమంగా బాబ్లీ ప్రాజెక్టు కట్టారని, దీనిపై నేను, వినోద్‌కుమార్ సుప్రీంకోర్టులో కేసు వేశామన్నారు. నిరసన తెలపడానికి మహారాష్ట్రకు వెళితే మమ్మల్ని పోలీసులు కొట్టి కేసులు పెట్టారన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొనకపోయినా రైతుబంధు, 24గంటల విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. 9 రోజులపాటు ఉచిత విద్యుత్తుపై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై ప్రజలను చైతన్యవంతులను చేయనున్నామన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ టి. రాజయ్య, అరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపనేని నరేందర్, మేయర్ గుండు సుధారాణి, 'కుడా' ఛైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల న్యాయమైన సమ్మె పట్ల వివక్ష తగదు

కేవీపీఎస్ జిల్లా నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె పట్ల వివక్ష తగ్గదని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్, ఉపాధ్యక్షుడు ఆత్కూరి శ్రీకాంతల్ అన్నారు. సోమవారం జీపీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 12,769 గ్రామాలలో 50వేల మంది పంచాయతీ సిబ్బంది ఎండ, వాన, చలి లో ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్నారని తెలిపారు. వీరిలో నూటికి 80శాతం మంది దళితులేనని, వీరి న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలన్నారు.. గ్రామ పంచాయతీ కార్మికులు పంపుఆపరేటర్లు, కారోబార్లు ఎలక్ట్రిషియన్లు, బిల్ కలెక్టర్లు వంటి గ్రామ పంచాయతీ సిబ్బంది కరోనా వంటి క్లిష్ట పరిస్థితులలోకూడా తమ ప్రాణాలు పనంగా పెట్టి ప్రజలకు సేవలందించారన్నారు. మోడీ స్వచ్ఛ భారత్ పిలుపు అయిన కేసీఆర్ పచ్చదనం పరిశుభ్రత పిలుపు అయిన చిత్తశుద్ధితో అమలు చేసింది గ్రామ పంచాయితీ సిబ్బందేనన్నారు.కార్మికులను పర్మినెంట్ చేస్తామని, వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి గతంలో అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలు నిలబెట్టుకోలేదని తెలిపారు. పల్లెల్లో ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న పంచాయతీ కార్మికుల అత్యధికులు దళితులు కావడం వల్లే ప్రభుత్వం వివక్ష పాటిస్తుందా? అనే అనుమానం కలుగుతుందన్నారు. ప్రమా దవశాత్తు కార్మికులు మరణించినా కనీస ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ఇవ్వలేకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడం అన్యాయం కాదా? పంచాయితీ సిబ్బంది అంటే ప్రజా సేవకులని తెలిపారు.వారి పట్ల ఈఉదాసీనత సరైంది కాదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీపీ జేఏసీని చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీసభ్యులు శ్రీధర్, శేఖర్ చిరంజీవి, భిక్షపతి, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో 163వ జాతీయ రహదారిపై సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 50వేల మంది గ్రామపం చాయతీ కార్మికులు గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పరిష్కారం దిశగా ఆలోచించకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. .తెలంగాణ వస్తే కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని, నేటికీ ఏఒక్క కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయలేదని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు రోజుకు 260 రూపాయలు వేతనం మాత్రమే పడుతుందని, వారిలో 40 సంవత్సరముల నుండి పనిచేసినా పర్మినెంట్ కాలేదని అందరూ కాంటాక్ట్ కార్మికులేనని ఇదెక్కడి న్యాయ మని ప్రశ్నించారు. అంతేకాకుండా జీవో నెంబర్ 51 పేరుతో మల్టీ పర్పస్ విధా నం తీసుకొచ్చి ఒక్క కార్మికుడు అన్ని రకాల పనులు చేయాలని ఒత్తిడి చేయడం వల్ల రాష్ట్రంలో ఇప్పటికే చాలామంది కార్మికులు ప్రమాదవశాత్తు మరణించారని, ఈజీవో రద్దు చేయాలని పేర్కొన్నారు. అంతే కాకుండా కనీస వేతనం 19 వేలు ఇవ్వాలని



గ్రామపంచాయతీ కార్మికులకు మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్య పరిష్కరించాలని లేనిఎడల భవిష్యత్తులో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వ ర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కార్మికులు చేస్తున్న కార్యక్రమాలకు నిరంతరం మద్దతిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ నాయకులు అధ్యక్షులు కుమార్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సతీష్ కృష్ణ రాజు, ఈశ్వరి, చిన్నక్క, విజేందర్, ఈకార్యక్రమానికి మద్దతుగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, పొదిల్లా చిట్టిబాబు గుండు రామస్వామి ఐలయ్య కృష్ణా రావు, సంజీవ, అరుణ్‌జీవన్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల ర్యాలీ భిక్షాటన

చిట్యాల : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 12వ రోజు చేరుకుంది. రాష్ట్ర జిల్లా గ్రామ పంచాయతీల కార్మిక ఉద్యోగుల సంఘం జేఏసీ పిలుపు వరకు గత 12 రోజుల నుండి సమ్మె చేయడం జరుగుతుందని వారు తెలిపారు. జీపీ కార్మిక ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మేదరి రామచంద్ర, ప్రధాన కార్యదర్శి జిల్లేల కుమార్‌ల ఆధ్వర్యంలో జీపీ కార్మికులకు వెంటనే ప్రభుత్వం కార్మికులను పర్మినెంట్ చేయాలని జీతాలు పెంచాలని, 51 జీవోను రద్దు చేయాలని, 60 జీవోను అమలు చేసి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించి చిట్యాల మండల కేంద్రంలో భిక్షాటన చేశారు. మండల గ్రామ పంచాయతీ కార్మికుల పాల్గొన్నారు.

మహాదేవపూర్ :మండల కేంద్రంలో జరుగుతున్న పంచాయతీ కార్మికుల దీక్షకు దళిత కాంగ్రెస్ నాయకుల మద్దతు తెలిపారు. మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో 12 రోజుల నుండి గ్రామపంచాయతీ కార్మికుల దీక్ష చేస్తున్న వారికి మద్దతుగా సోమవారం దీక్షలో మహాదేవ్‌పూర్ మండల దళిత కాంగ్రెస్ నాయకులు పాల్గొ న్నారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు మాట్లాడుతూ వారి డిమాండ్‌లు న్యాయమైనవని వెంటనే వారి డిమాండ్‌లు నెరవేర్చాలని కోరారు. కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించిలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాల్వ గంగన్న, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండగొర్ల సంతోష్, ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు శ్యాం సుందర్, ఫారిద్, మహేందంల్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్

రెడ్కో చైర్మన్ వై సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-డెస్క్

బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు, కుటుంబాలకు ఎప్పుడు అండగా ఉంటుందని రెడ్‌కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గతంలో గుండెపోటుతో మృతి చెందిన మలిదశ ఉద్యమకారుడు గజ్జి మల్లికార్జున్ కుటుంబానికి రూ.రెండు లక్షల చెక్కును అందించారు. ఈసందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లా డుతూ బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. అదేవిధంగా మండలంలోని మద్దలగూడెం గ్రామా నికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త మల్లెబోయిన సునీత ప్రమాదవశాత్తు మృతిచెందగా బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వ బీమా ద్వారా వచ్చిన రూ.రెండు లక్షల చెక్కును రూపంలో వారి కుటుంబ సభ్యులైన రఘుకు అందజేశారు. అలాగే బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన మాట నిలుపుకున్నారన్నారు. మండలంలోని పస్రా గ్రామానికి చెందిన తెలంగాణ మలి విడత ఉద్యమకారులు గజ్జి మల్లికార్జున్ కొద్ది నెలల క్రితం మృతిచెందగా ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, ఆబాధ్యతను తాను తీసుకుంటున్నట్లు మంత్రి కేటీఆర్ మాట ఇచ్చారు.



ఇచ్చిన మాట ప్రకారం గత కొద్దిరోజుల క్రితం గజ్జి మల్లికార్జున్ పెద్ద కుమారుడు యువరాజ్‌కు భూపాలపల్లి మున్సిపాలిటీ నందు ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం ఇప్పించడం జరిగిందన్నారు. ఈరోజు ఆయన రెండో కుమారుడైన గణేష్ హైదరాబాదులోని సెయింట్ మేరీస్ కళాశాలలో ఇంటర్ చదువుతుండగా ఆయన కళాశాల ఫీజులు నిమిత్తం అతనికి రూ.50వేలు చెక్కు రూపంలో ఆర్థిక సహాయంగా పంపించగా వాటిని రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి, ములుగు జడ్పీ చైర్పర్సన్ బడే నాగ జ్యోతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్, స్థానిక ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక మండల నాయకులతో కలిసి గణేష్‌కు అందజేశారు.



ఉద్యమకారులకు నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలి
ఉద్యమకారుల మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మంగపేట

తెలంగాణ మలిదశలో 2014 నుండి ఉద్యమించిన ఉద్యమకారులకు ప్రభుత్వం నెలకు రూ.5 వేల పెన్షన్‌ను, కుటుంబంలో ఇద్దరికి హెల్త్‌కార్డు, బస్‌పాసులు ఇవ్వాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పప్పు వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల కుటుంబాల స్థితిగతులను ప్రభుత్వం గుర్తించాలని గతంలో కోరిన డిమాండ్ల సాధనకు బీఆర్‌ఎస్ పార్టీ పటిష్టతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు నెలకు రూ.5 వేల పెన్షన్, హెల్త్ కార్డు, ఉద్యమకారుల కుటుంబ ఆరోగ్య పరిస్థితులను బట్టి బస్‌పాసు, ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత, ఉద్యమకారుని జీవనయానం కోసం కనీసం రూ.10లక్షల ఆర్థికసాయం అందజేయాలని తీర్మానించారు. అనంతరం ఉద్యమకారుల మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా చిలకమర్రి రాజేందర్, సలహా దారులుగా పప్పు వెంకట్ రెడ్డి, మలికంటి శంకర్, మండల కన్వీనర్‌గా గాదె శ్రీనివాసచారి, కో-కన్వీనర్‌గా ఈదునూరి రవీందర్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కుర్బాన్‌అలీ, హుస్సేన్, కుంట ఏడుకొండలు, కోరం సంతోష్, కర్రి శ్రీనివాస్, బియ్యం శ్రీనివాస్, అఫ్జల్, కాటూరి సుగుణ, ఆళ్ల రాణి, లోడే కృష్ణ, మేడిద సతీష్, చింత చందర్‌రావు, మార్పుల వెంకటరెడ్డి, అంగిరేకుల తిరుపతి, పూజారి శ్రీనివాస్, ఎర్రంకని ఆనందం, పాషా, నరేందర్, గొల్లపల్లి శ్రీనివాస్, లింగమ్మ, చీకుర్తి సుధాకర్, గుడిసేవ నాగేశ్వరరావు, లోడే కృష్ణ, వాసుదేవ మూర్తిలు పాల్గొన్నారు.



న్యాయచట్టాలపై అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ ఉమ్మడి మండలం పలిమెల మండల కేంద్రంలో సోమవారం లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. జిల్లా ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ గౌరవ జస్టిస్ ఆనంద్‌బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జస్టిస్ రామచ ందర్‌రావులు న్యాయచట్టాలపై అవగాహన సలహాలు ఇచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ తరుపున అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టరు ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీపీ బుచ్చక్క, సర్పంచ్ జవాజ్ పుష్పలత, తిరుపతి డీఎస్పి రామ్మోహన్‌రెడ్డి, సీఐ కిరణ్, ఎస్ఐలు అరుణ్‌కుమార్, భవన్‌సేన మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీణ, మాషూక్, సత్యనారాయణ, చంద్రమోహన్, పద్మదేవి, పద్మ, సరస్వతి, నాగలక్ష్మిలు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలేవి?

నవతెలంగాణ-చిట్యాల

మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని ప్రాంత కార్య సమితి జిల్లా కన్వీనర్ వేల్పుల రాజ్‌కుమార్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల మండలంలోనీ అన్ని ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులు వసూలు చేయడం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా విద్యార్థులకు అనుభవం, అర్హత లేని వాళ్ళని ఉపాధ్యాయులుగా నియమించడంపై మండల విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పైవిషయాలపై మంగళవారం మండల కేంద్రంలోని మండల విద్య శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

బాధిత కుటుంబాలకు పలువురి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోనికన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధి పిట్టేల శేఖర్ ఇటీవల మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కన్నెపెల్లి మాజీ సర్పంచ్ లోకుల పోశక్క ఆర్థిక సహాయం చేశారు. అనంతరం జెడ్పీటీసీ గుడాల అరుణశ్రీనివాస్ ఆర్థికసాయం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ పోశాలు, వార్డుమెంబర్ కావేరి సమ్మయ్యలు పాల్గొన్నారు.



చిట్యాల : ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన పంబాల సంపత్ కుటుంబానికి మిట్టపల్లి మిత్రమండలి సోమవారం ఆర్థికసాయం అందజేశారు. మండల కేంద్ర శివారు రాంనగర్‌కాలనీకి చెందిన పంబాల సంపత్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. సోమవారం మిట్టపల్లి మిత్రమండలి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని సందర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి బియ్యం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవస్థాపక అధ్యక్షులు పుల్ల సతీష్‌కుమార్, కిరణ్, జన్నే యుగేందర్, కట్కూరి రాజేందర్, వేల్పుల రాజకుమార్, పుల్ల శైలందర్, మాసు రాకేష్, పుల్ల చందు, సంజయ్, భిక్షపతి, మోలుగురి రాకేష్, గుర్రపు అశోక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

శేఖర్ కుటుంబానికి సునీల్ రెడ్డి సహకారం

నవతెలంగాణ-మహాదేవపూర్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంథని నియోజకవర్గం ఇంచార్జి సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిట్టల శేఖర్ కుటుంబానికి సోమవారం బియ్యం బస్తా, నూనె క్యానును పోటు శ్రావణ్ రెడ్డి వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మెట్‌పల్లి బూత్ అధ్యక్షులు పిట్టల శేఖర్, కాళేశ్వరం బూత్ అధ్యక్షులు రేవెల్లి రాకేష్, ఈర్ల శేఖర్, బూర్తి రాకేష్, పిట్టల శ్రీకాంత్, పిట్టల మహేష్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ టీమ్‌ను అభినందించిన వరంగల్ సీపీ.రంగనాథ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

నిమిషాల వ్యవధిలోనే పోగొట్టుకున్న డబ్బును తిరిగి బాదితుడికి అప్పగించిన సైబర్ క్రైమ్ టీమ్‌ను సోమవారం వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ అభినందించారు. వివరాల్లోకి వెళితే కేయూ పోలీసు స్టేషన్ పరిధి భీమారంకు చెందిన చింతల్ రమేష్ ఎన్‌పీడీసీఎల్‌లో ఉద్యోగి. రమేష్ బ్యాంకు అకౌంట్ నుంచి రూ.9వేలు తనకు తెలియకుండానే సైబర్ క్రైం వరంగల్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సైబర్ క్రైం ఏసీపీ జనార్దన్‌రెడ్డి తక్షణమే స్పందించి ఎస్సై శివకుమార్, కానిస్టేబుల్ కిశోర్‌కుమార్‌లను అప్రమత్తం చేసి బాదితుడి బ్యాంకు అకౌంట్ నుంచి డ్రా అయిన డబ్బుల మి స్టరిని చేదించి నిమిషాల్లోనే రిఫండ్ చేయించారు. వీరి పనితనాన్ని వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ అభి నందించారు. సైబర్ మోసాలకు గురైతే బాదితులు వెంటనే 1930కి కాల్ చేసి తగిన సమాచారాన్ని అందించి మోసాల నుంచి బాధితులు రక్షణ పొందవచ్చని సీపీ రంగనాథ్ తెలిపారు.

లయన్స్‌క్లబ్ ఆఫ్ హన్మకొండ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-హన్మకొండ



లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ ములుగురోడ్డులోని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా లయన్ జి.సత్యనారాయణరావు తన తల్లి భాగీరథీ జ్ఞాపకార్థంగా వృద్ధాశ్రమంలోని 102 మంది వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో హన్మకొండ క్లబ్ అధ్యక్షులు సయ్యద్ సర్ఫరాజుద్దీన్, సెక్రటరీ లయన్ ఆర్ వినోద్ ఆనంద్, వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

లిబరేషన్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి

నవతెలంగాణ-హన్మకొండ



గ్రామస్థాయిలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. సోమవారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో జరిగినకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపాలపల్లి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పసుల వినయ్‌తో పాటు 10 కుటుంబాలు రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాఉద్యమాలను నిర్మించాలని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాల్లో పార్టీ ప్రజా సంఘాలతో లక్షలాదిమంది సభ్యులతో ప్రజా ఉద్యమాలను నిర్మిస్తుందని అన్నారు. బీహార్ రాష్ట్రంలో 12 మంది ఎమ్మెల్యేలు, జార్ఖండ్లో ఎమ్మెల్యే పలు రాష్ట్రాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ అభ్యర్థులు గెలుపొందారని చట్టసభల్లో వెలుపల, బయట పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. విప్లవపార్టీని గ్రామ గ్రామాన విస్తరింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, జిల్లా నాయకులు గోల్కొండ కుమార్, దామెర సుదర్శన్, నాయకులు అజయ్, దినేష్, శ్రీకాంత్, సుమన్ పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన మేయర్ సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



అమెరికా పర్యటనను పూర్తి చేసుకొని వరంగల్ విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని హన్మకొండ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా జీడబ్ల్యుఎంసీ మేయర్ గుండు సుధారాణి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల తన జన్మదినం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా



భీమారంలోని కేశవ డిగ్రీకళాశాల సమీపంలో నివాసం ఉంటున్న బచ్చు కుమారస్వామి కుమారుడు బచ్చుశరత్ కిరాణం షాపుకు వెళ్లి కిరాణం సామాను తీసుకొని రోడ్డు దాటుతుండగా వేగంగా దూసుకొచ్చిన టీఎస్ 03యూసీ 9520 నెంబర్ గల కారు వేగంగా ఢీకొట్టడంతో శరత్‌కు తీవ్ర గాయాలై కాలు విరిగిందని శరత్ తల్లిదండ్రులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారుడ్రైవర్ ప్రమాదం జరిగిన వెంటనే కారును వదిలేసి పరారైనట్లు వారు తెలిపారు. స్థానికుల సహాయంతో కారును కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు తరలించి ప్రమాదానికి కారణమైన డ్రైవర్, కారు యజమాని రేనుకుంట్ల రంజిత్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.

210 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-శాయంపేట



నిరుపేదలకు సబ్సిడీపై అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌కు అక్రమంగా తరలిస్తుండగాపట్టుకొని సీజ్‌చేసి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. సీఐ కథనం ప్రకారం మండలంలోని కొత్తగట్టు సింగారంకు చెందిన పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, పౌల్ట్రీఫారం ఆవరణంలో రేషన్ బియ్యం డంపు చేసి ఉండగా, వాటిని లారీలో తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా, 210 క్వింటాళ్ల రేషన్‌బియ్యం లభ్యమయ్యాయి. రేషన్‌బియ్యాన్ని తరలిస్తున్న వరంగల్ పట్టణానికి చెందిన చుంచు నాగరాజు, మాశెట్టి భాస్కర్, ఝాలావర్ జిల్లా కాన్పురియా గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మీనాలాల్‌చంద్‌లను అదుపులోకి తీసుకొని లారీని, రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. రేషన్‌బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

పీహెచ్‌సీలో 20 మందికి శస్త్రచికిత్సలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కుటుంబ నియంత్రణ శిబిరం వైద్య అధికారి డాక్టర్ పి.బి ఆచార్య, డాక్టర్ శశి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా మండలంలోని మేడపల్లి, నల్లబెల్లి ఆరోగ్య కేంద్ర పరిధిలోని 20మందికి సర్జన్ డాక్టర్‌గోపాలరావు, డిప్యూటీడిఎంహెచ్ఓ ప్రకాష్ పర్యవేక్షణలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, నగేష్, నవీన్, భరత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్ గోపిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గోపిని సోమవారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేయడంలో ప్రజలు తమ పూర్తి సహాయసహకారాలు అందించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన వారిలో పెంబర్తి సర్పంచ్ జోరుకపూల, మడిపల్లి సర్పంచ్ చిర్ర సుమలతవిజయ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి, కిసాన్‌సెల్ అధ్యక్షుడు వట్టె శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామంచ దయాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాష బోయిన దూడయ్య, సందెల రవీందర్, మాజీ ఉపసర్పంచ్ బండ చంటి రెడ్డి, సోషల్ మీడియా కొడాలి మైపాల్‌రెడ్డి, మాచర్ల మహేందర్ గౌడ్, గాదం శ్రీధర్ తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రానికి చెందిన మేకల రాజు (38) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు. రాజు అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబం పెద్దదిక్కు కోల్పోయి పుట్టెడు దు:ఖంతో కన్నీరు మున్నీరుగా విలపించడం, పేదరికం వారి కుటుంబాన్ని మరింత కుంగదీయడం గుర్తించిన చిన్ననాటి మిత్రులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. తనతో చదువుకున్న మిత్రుడు అకాల మరణంతో ఆ కుటుంబం ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఆలోచనతో ఎస్ఎస్‌సీ 1998-99 బ్యాచ్ మిత్రులు విరాళాలు సేకరించి తన మిత్రుడి కుటుంబానికి అండగానిలవాలని ఆకాంక్షించారు. మిత్రుల నుంచి సేకరించిన రూ.70వేల నగదును కుటుంబానికి అందజేశారు. నేతాజీ శిశు మందిర్ పాఠశాల ప్రిన్సిపాల్ వలుస జ్ఞానేశ్వర్‌రావు పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తాన ని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు చెన్నూరి రవీందర్, నరేష్, స్వరూ ప, మోహన్, ఉమాశంకర్, సతీష్, యుగందర్, భిక్షపతి, నాగరాజు, తదితరులున్నారు.



గోల్డెన్ ఓక్ పాఠశాలను సీజ్‌చేసి గుర్తింపు రద్దు చేయాలి

బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్

పాఠశాల ముందు విద్యార్థి సంఘాల ధర్నా



నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ రోజు తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించినప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను తుంగలోతొక్కి సెలవు రోజున అక్రమంగా పాఠశాల నడుపుతున్న బీజేపీ నాయకుడు గంట రవికుమార్‌కు చెందిన ములుగురోడ్డులోని గోల్డెన్‌ఓక్ స్కూల్ పాఠశాలను సీజ్‌చేసి గుర్తింపు రద్దు చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం సెలవు ప్రకటించినప్పటికీ అక్రమంగా స్కూల్ నడుపుతున్న ములుగు రోడ్‌లోని గోల్డెన్ ఓక్ స్కూలు ముందు బీఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అదేవిధంగా స్థానిక హన్మకొండ జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారం అందిస్తే మేము అందుబాటులో లేము ఈరోజుసెలవు మేము రాలేమని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని అధికారులు కూడా పాఠశాలకు వంత పాడుతున్నారని దుయ్యబట్టారు. ధర్నా అనంతరం పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులను వారి వారి ఇండ్లకు పంపించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు బండిగ రాకేష్, మంద శ్రీకాంత్ మాట్లాడు తూ హిందూ పండుగలను గొప్పగా జరుపుకోవాలని ఉపన్యాసాలు ఇచ్చే బిజెపి నాయకుడు గంట రవికుమార్ మరి హిందూ పండుగ అయిన బోనాల పండుగ రోజు ప్రభుత్వం సెలవు ప్రకటించినప్పటికీ మీరు ఎలా స్కూల్ నడుపుతారని ప్రశ్నించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే పాఠశాలను సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దే : ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లబెల్లి



తెలంగాణ రైతులను గోస పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దేనని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు మండలంలోని రాంపూర్, మండల కేంద్రంలోని రైతువేదిక ప్రాంగణంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులను గోస పెట్టిన చరిత్రకాంగ్రెస్‌కే దక్కుతుందని, తెలంగాణలో ఉచిత విద్యుత్ రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచనలో కాంగ్రెస్ ఉందన్నారు. తెలంగాణ రైతులకు 24 గంటల కరెంటుదండగ అని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎడ్లకు వడ్లకు తేడాతెలియని వాళ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అని విమర్శించారు. ఎకరం పొలం పారించేందుకు గంట కరెంటుచాలని మూడు ఎకరాలు పారాలంటే మూడు గంటలుచాలని రేవంత్ రెడ్డి అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై నియోజకవర్గ వ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు ఈ రైతుల తెరువుకు వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ తెలంగాణ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందిస్తుంటే కాంగ్రెస్‌కండ్లు మండుతున్నాయని, రైతులు బాగుపడుతుంటే ఆ పార్టీ నాయకులు ఓర్చు కోలేక పోతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. రైతులంటేనే అంతా వివక్షనా ముందు నుంచి కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఏళ్ల అధికారంలో ఉండి రైతుల కోసం ఏఒక్క మంచి పని చేయలేదన్నారు. రేవంత్ రెడ్డి మరోసారి ఇటువంటి మాటలు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం చెరువులు నింపుతూ రైతులకు 24గంటల ఉచితవిద్యుత్ అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై చవకబారు విమర్శలు చేస్తున్న రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతాంగానికి తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచరి, మాజీఎంపీపీ బానోతు సారంగపాణి, పిఏసిఎస్ డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్, రైతుసమన్వయ సమితి బాధ్యులు గోనెల పద్మ నరహరి, సర్పంచ్‌లు చింతపట్ల సురేష్, నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, క్లస్టర్ ఇన్చార్జిలు గందె శ్రీనివాస్‌గుప్తా, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పోరాట ఫలితంగానే పెరిగిన వేతనాలు

మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాంమూర్తి



నవతెలంగాణ-హన్మకొండ

మధ్యాహ్న భోజనకార్మికుల పోరాటాల ఫలితంగానే వంటకార్మికుల వేతనాలు పెరిగాయని మధ్యాహ్న భోజనకార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మల రామ్మూర్తి అన్నారు. సోమవారం మధ్యాహ్న భోజనం కార్మికుల సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు దర్మల రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట బిక్షపతి, అధ్యక్షులు జక్కు రాజుగౌడ్, సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాల ఫలితంగానే వంటకార్మికుల వేతనాలు పెరిగినాయని వేతనాలు ప్రభుత్వము జీవో నెంబర్ 8 ప్రకారం ఫిబ్రవరి నుండి ఇవ్వాల్సి ఉందని కాని ఈనెల నుండి ఇస్తానని మంత్రి చెప్పారని కానీ కార్మికుల శ్రమకు తగ్గ ఫలితం రావడంలేదన్నారు. ఇవేకాకుండా వీరిపై కోడిగుడ్ల భారం కూడ పడుతుందని వీరిని నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని వంట పాత్రలు గ్యాస్ కోడిగుడ్లు ప్రభుత్వమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీరికి పిఎఫ్, ఇ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని వంట చేస్తున్న సందర్భంలో వారిపై గంజిగాని నూనె గాని మీద పడి గాయాలపాలైన సందర్భాలు చాలా ఉన్నాయని వీరికి వైద్యం ప్రభుత్వమే అందించాలని అదేవిధంగా ప్రతి నెల 5 లోపు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని బిల్లులు, గౌరవ వేతనములు చెల్లించని యెడల మళ్లీ ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశంలో కోస్కుల ఇందిర, వైనాల విజయ, మామిడి రాధమ్మ జనగాని లక్ష్మి ,దామెర కవిత, త్యా గవిజయ ఉల్లాల లక్ష్మి, తడక సంతోష్ ,సదిరం శాంతకోమలీల,సరోజన వివిధ మండలాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రూ.1000 కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

టాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ఇదుడిశెట్టి రాజు

నవతెలంగాణ-హన్మకొండ



ఆగస్టు 1న జరిగే ప్రపంచ ఆటోడ్రైవర్స్ దినోత్సవం విజయవంతం చేయాలని అలాగే రూ.1000 కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ఇదుడిశెట్టి రాజు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో రాష్ట్రఅధికార ప్రతినిధి రాజు మాట్లాడారు. తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (టాడు) ఆధ్వర్యంలో 23ఏళ్లుగా తెలంగాణ ప్రాంతంలోని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను తాడు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది గుడిమళ్ళ రవికుమార్ డిమాండ్ చేస్తూ అనేక సభలు, సమావేశాలు, నిర్వహించారని తెలిపారు. వీటి ఫలితంగా ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రూ.1000 కోట్లతో ఆటో డ్రైవర్స్‌కు కార్పొరేషన్ ఏర్పాట్లు చేస్తామని మాట ఇచ్చారని 9 ఏళ్లు గడిచినా ఆ వాగ్దానం నెరవేర్చలేదని మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా మాటఇచ్చారని కానీ నేటికి అది కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో 6 లక్షల మంది ఆటోడ్రైవర్లు ఆటోనే జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో టాడు ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారని 22 మంది అమరులు అయ్యారని 700 మందిపై కేసులు కూడా ఉన్నాయని తెలిపారు. 2014, 4-ఆగస్టు రోజునే పోచమైదాన్ నుండి హన్మకొండ వరకు వేలది మందిలో గుడిమళ్ళ రవికుమార్ ఆధ్వర్యంలో సకల జనుల సమ్మెకు సైరన్ మోగించమ్మన్నారు. కోవిడ్ 19 నుండి ఆటో కార్మికులు ఆర్థికంగా చాలా నష్టపోయారని వాపోయారు. చాలీచాలని బతుకులు కుటుంబాలు గడుపడం కష్టంగా ఉందన్నారు.ఆటో డ్రైవర్లకు కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల తడాఖ సార్వత్రిక ఎన్నికలతో చాటుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టాడు నాయకులు దారసూరి, అకిన పెల్లి అంజయ్య, గౌని రాజు, గోపనబొయిన రాజు, ఒరిగల కష్ణమూర్తి, ఆవుల నవీ న్‌కుమార్, భండారి శ్రీకాంత్, సజ్జు శ్రీకాంత్, బుర్ర ఎల్లగౌడ్, కొట్టే జోసెఫ్, వస్కుల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నా రు.

రైతులను కాల్చుకుతిన్న రాబందుల పార్టీ కాంగ్రెస్ : ఆరూరి



నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతన్నలను కాల్చుకు తిన్నరాబందుల పార్టీ కాంగ్రెస్ అని, రాబోయే ఎన్నికల్లో ఆపార్టీకి రైతులే తగిన గుణపాఠం చెప్పాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ అన్నారు. రైతులపై అనుచిత వాక్యాలు చేసిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల తీరును నిరసిస్తూ సోమవారం 3,14వ డివిజన్ల రైతులతో కొత్తపేటలోని రైతు వేదికలో వరంగల్ మండల రైతు బంధు కోఆర్డినేటర్ బుద్దే శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మేలుకో రైతన్న కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండి, తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టలేక రైతుల గుండెలు ఆగిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ కష్టాలకు శాశ్వతంగా చరమగీతం పాడాలని కసీఆర్ ఉద్యమజెండాను ఎత్తుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగు రంగాన్ని సంక్షోభం నుండి బయటపడేయాలని సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో విప్లవాత్మక పథకాలను తీసుకువచ్చారని తెలిపారు. 9ఏళ్లలోనే నాలుగున్నర లక్షల కోట్లను ఖర్చు చేసి సరికొత్త రికార్డు సృష్టించారని వెల్లడించారు. మూడు పంటల తెలంగాణ కావాలని బీఆర్ఎస్ సంకల్పం తీసుకుంటే.. మూడుగంటల కరెంటు చాలని కాంగ్రెస్ రైతు ద్రోహ విధానాన్ని ప్రకటించిందని మండిపడ్డారు. మూడు పంటల బీఆర్ఎస్ కావాలా? మూడు గంటల కాంగ్రెస్ కావాలా? తెలంగాణ రైతాంగం తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతును అవమానించేలా అహంకారంతో మాట్లాడిన రేవంత్‌రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత కరెంట్ వద్దన్న కాంగ్రెస్ లీడర్లను ఊరిపొలిమేరల దాకా ఉరికించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జన్ను శిభారాణిఅనిల్, తూర్పాటి సులోచన సారయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, డివిజన్ ప్రెసిడెంట్ నేరెళ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వీరబిక్షపతి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికై నిధుల విడుదలకు వినతి



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల కోసం గతంలో ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరుచేసి విడుదల చేయాలని వర్ధన్నపేట శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేష్ ఉమ్మడి వరంగల్ జి ల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆధ్వర్యంలో దేవాలయ పాలక మండలి సభ్యులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును సోమవారం కలిసి కోరారు. ఉత్సవాల సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దేవాలయం చుట్టూ డ్రైనేజీ నిర్మాణానికి రూ.1కోటి, ఒగ్గు పూజరుల భవనం, కల్యాణకట్టకు శాశ్వత భవన నిర్మాణానికి నిధులు ఇస్తానిని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో దేవస్థానం చైర్మన్ మజ్జిగ జైపాల్, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, డైరెక్టర్‌లు బొల్లేపల్లి వేంకటేశ్వర్లు, మాడిశెట్టి లక్ష్మణ్, అబర్ల సాయిలు, గొక రాజు, రాజాబాబు, చెవ్వ రాజులు ఉన్నారు.

మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం

శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం మాససంక్రమణ సందర్భంగా స్వామివారికి మహాన్యాసపూర్వకరుద్రాభిషేకం రుద్రహోమం,శ్రీ గొల్లకేతమ్మ బలిజ మేడాలమ్మ సమేత మల్లికార్జునస్వామి కళ్యాణం ఒగ్గుపూజరులచే పెద్ద పట్నం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతిరవీందర్‌రావు, చైర్మన్ మజ్జిగ జయపాల్, అర్చకులుపాతర్లపాటి రవీందర్, మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, మాజీ చైర్మన్ మునిగాలసంపత్ కుమార్, ధర్మకర్తలు, ఈవో అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు నేడు వరంగల్ ములుగురోడ్ ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్‌లోని జిల్లా ఉపాధికల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధిఅధికారి ఎం.మల్లయ్య తెలిపారు. విన్‌మోటార్స్, మారుతీసుజికి కంపెనీలో (40) ఉద్యోగాల భర్తీకి ఎంపికలు నిర్వహించబడుతున్నాయని 18 నుండి 30 ఏళ్ల గల నిరుద్యోగయువకులు మాత్రమే అర్హులన్నారు. ట్రైనీ, అడ్వైజర్ వేతనం రూ.10వేల పైనా ఉంటుందని అర్హత, ఆసక్తి గల యువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్‌కాపీలతో జిల్లాఉపాధికల్పన కార్యాల యంలో జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు. వివరాలకు నెం. 9848895937 లో సంప్రదించాలన్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తాం

ఉత్తర తెలంగాణ జిల్లా కో-ఆర్డినేటర్ ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారం చేపట్టిన వెంటనే గ్రామా పంచాయతీ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేత పెట్టిస్తామని ఉత్తర తెలంగాణ జిల్లా కో ఆర్డినేటర్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఉన్న ఎంపీడీఓ కార్యాలయం ముందు గత 12 రోజులుగా రిలే నిరాహారదీక్షను నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులకు సంగీభావంగా వెంకట్రామ్‌రెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్, రాష్ట్ర సర్పంచుల ఫోరం రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు,కంచ రవి కుమార్, మత్స్య శాఖ చైర్మన్ బయ్యా తిరుపతి, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ చిమ్మని దేవరాజ్‌లు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. దీంతో వరంగల్ నుండి భూపాలపట్నం వెళ్లే వాహనాలు నిలిచి పోయాయి. ఎస్సై ప్రసాద్ పోలీస్ బలగాలతో ఆందోళన చేస్తున్న వారిని శాంతింపచేసారు.ఈ రాస్తారోకోలో పరికిరాల వాసు, బయ్యా కుమారస్వామి, రేవూరి జైపాల్‌రెడ్డి,సందీప్,కాడబోయిన రవి, రమేష్, గుండెబోయిన శ్యామ్,కుక్కల రఘు,కోల రమేష్,అలువాల రవి,ఖాజా, మల్లారెడ్డి,వడ్డేపల్లి రాంబాబు,మాదాసి రాజు, కుమారస్వామి,నరేష్,నాగెల్లి రమ,పెరుమాండ్ల పూలమ్మ, సారంగం,రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని టీపీసీసీ సభ్యులు ఇనగాల వెంకట్రాంరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపి కార్మికులు చేస్తున్న సమ్మెకు ర్యాలీగా వెళ్లి వారికి మద్దతుగా రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహాల్ రావు, తాళ్ల నవీన్, బొగం కమల, ఈర్ల చిన్ని, అప్పం కుమార్, తలగంప్ప రాజు, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పోరండ్ల వేణు, యూత్ కాంగ్రెస్ నాయకులు బాసాని సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-గూడూరు

అధికార పార్టీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నార ని గూడూరు కాంగ్రెస్ మండలాధ్యక్షులు సునావత్ రమేష్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రైతు వేదికలో మీటింగులు నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పై బురదజల్లే ప్రయత్నం చేయవద్దని రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ సమావేశంలో నాయకులు మాజీ అధ్యక్షులు కత్తి స్వామి, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు చంటి స్వామి, టౌన్ ప్రెసిడెంట్ ఎండి రసూల్, మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న, సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలమందల శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తండా ఏకాంబరం, బీసీసెల్ మండలాధ్యక్షులు, ముత్యం రవి, సీనియర్ నాయకులు సుర గంగయ్య, శ్రీనివాస్, యూత్ నాయకులు హెచ్ మనోజ్, జన్ను రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ

జనగామ, మహబూబాబాద్

మంగళవారం 18 జూలై 2023

భూమి కబ్జా చేశారు కాపాడండి : రైతు ఎలమంచి పద్మారెడ్డి ఆవేదన



నవతెలంగాణ-లింగాలఘనపురం

కొత్తపల్లి గ్రామ రెవెన్యూ శివారులో 52/ఈలో బోయినపల్లి మనోహర్ రావు కబ్జా పెట్టాడని రైతు ఎలమంచి పద్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జనగాం జిల్లా లింగాలఘనపురం మండలం కొత్తపల్లి గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 52/ఈలో 30 గుంటల భూమిని బోయినపల్లి మనోహర్ రావు అనే వ్యక్తి ఈ చుట్టు పక్కల 100 ఎకరాల వరకు భూములు కొనుక్కొని, ఫామ్‌హౌస్ నిర్మించుకొని, పక్కనే ఉన్న మా 30 గుంటల భూమిని కబ్జా చేశారాని రైతు నెలమంచి పద్మారెడ్డి అన్నారు. ఈ భూకబ్జా వెనుక ఎర్రబెల్లి దయాకర్ రావు హస్తం ఉంది అని వారు తెలిపారు. లీగల్‌గా మాకు అన్ని పత్రాలు, పట్టా బుక్ కలిగి ఉన్నామని, బిడ్డల పెళ్లిళ్ల చేసి హైదరాబాద్‌లో బ్రతుకుతున్నామని, ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ఈదురు ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాహనదారులకు కల్పిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఉషాదయాకర్‌రావు దంపతులు నియోజకవర్గ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కొరకు 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతి యువకులు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, పదో తరగతి మెమోతో పాటుగా, రెండు పాస్ ఫోటోలను స్థానిక పార్టీ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్నమండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్, మండల కోఆప్షన్ మెంబర్ ఎండి ముజీబ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, కొరిపల్లి గ్రామ రైతు కోఆర్డినేటర్ బొమ్మిడి కృష్ణారెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దంతాలపల్లి ఉపేందర్, మండల పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గద్దల వెంకన్న, నాయకులు ఎడ్ల చిరంజీవి, గాజుల ప్రసాద్ రావు, మహంకాళి యాకయ్య, బోగోజు ఆచారి, ఇమ్మడి వెంకన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

పాలశీతలీకరణ డీడీని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పాలశీతలీకరణ కేంద్ర జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ధన్‌రాజ్‌ను సస్పెండ్ చేయాలని క్రిష్టాజి గూడెం, ఫతే పూర్, గార్లగడ్డ తండా బీఎంసీయూ సొసైటీ అధ్యక్షులు సాదం రమేష్, వడ్లూరి వెంకటాద్రి, భూక్య శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ కేంద్రంలో పాలశీతలీకరణ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12న బీసీయూ భవిష్యత్తు కోసం సమావేశం జరిగిందని, ఎవరితో కూడా ఎన్నుకోబడని కొందరూ వ్యక్తులు తామే నాయకులమని చెప్పుకుంటూ, కావాలని గతంలో డైరీకి పాలు పోసిన వారు నేర చరిత్ర గలవారని, ఎన్ని సార్లు పోయమని అడిగినా ఈపీపీపీ మోడల్ విధానంలో పోస్తామని మాట్లాడుతున్నారని, వారు పని చేసినప్పుడు చేసిన తప్పులతో పాలు తీసుకుంటే సెంటర్ బజారు అవుతుందని ఎన్నిక లేని అధ్యక్షులుగా చెప్పుకుంటున్న మహేందర్ రెడ్డి, సుగుణమ్మ, మహేందర్, ప్రేమలత, లక్ష్మీ నారాయణ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నీల సోమన్న, రఘు, పర్శరాములు, గొడుగు భరత్ అనే పాడిరైతుల నుంచి పాలు తీసుకోవద్దని చెప్పడం సమంజసం కాదన్నారు. అంతేగాక నేర చరిత్ర ఉన్నదనే మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లాలో సోమిరెడ్డి అనే వ్యక్తి జిల్లా అధ్యక్షుడనని అని చెప్పి, డీడీతో కలిసి ఈలాంటి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. స్థానిక పాడి రైతులతో కొద్దిరోజుల పాటుపాలుపోయమని, అటు తరువాత వద్దని చెపుతూ డైరీ యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విజయ డైరీ యాజమాన్యం సూచనల మేరకు పాల సేకరణ జరపకుండా, పూర్తిగా విస్మరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పాడిరైతులమైన తమపై నేర చరిత్ర ఏంటో రుజువు చేయాలని, లేదంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఇటీవల అమెరికా పర్యటనను ముగించుకొని హన్మకొండకు వచ్చిన మంత్రి ఎర్రబెల్లిని సర్క్యూట్ హౌస్‌లో పెద్దవంగర మండలానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మండలంలో కొనసాగుతున్న సీసీ రోడ్లు, సైడ్ కాలువలు, బీటీ రోడ్డు, నూతన జీపీ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఎన్నికల వేళ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీయే లక్ష్యంగా నాయకులు కష్టపడి పనిచేయాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల సీనియర్ నాయకుడు శ్రీరాం సుధీర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, నాయకులు ముత్తినేని శ్రీనివాస్, పాలకుర్తి యాదగిరి రావు, బానోత్ రవీందర్ నాయక్, బానోత్ వెంకన్న, కనుకుంట్ల వెంకన్న, దుంపల సమ్మయ్య, పాకనాటి సోమారెడ్డి, బొమ్మరబోయిన రాజు, సలిదండి సుధాకర్, కాసాని హరీష్, జలగం శేఖర్, బానోత్ సోమన్న, జ్ఞానేశ్వర చారి, పటేల్ నాయక్, చిలుక బిక్షపతి, పసులేటి వెంకట్రామయ్య, శ్రీనివాస్, మైలపాక అనిల్, రాంపాక మనోజ్ తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

ఖాళీగా పోస్టులు భర్తీ చేయాలి - సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్



నవతెలంగాణ-నర్సింహులపేట

వైద్య శాఖలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేసి పట్టణాలలో, గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ డిమాండ్ చేశారు. నర్సింహులపేట మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రతి ఏడాది సీజనల్ వ్యాధులు సోకి అవస్థలు పడాల్సి వస్తుందని, డెంగ్యూ మలేరియా, టైఫా సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, సీజన్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోపోవడంలో పూర్తిగా విఫలం చెందిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వరకు చేరుకునే పరిస్థితి లేదన్నారు. ఆరోగ్య కేంద్రాల చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్లే దోమలతో డెంగ్యూ, మలేరియా వైరల్ జ్వరాలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా సీజనల్ వ్యాధులు, రోజుకొక కొత్త జబ్బు పుట్టుకొస్తుంటే వాటిని అరికట్టేందుకు పారిశుద్ధ సిబ్బంది సంఖ్య పెంచి పట్టణాలలో, గ్రామాలల్లో దోమల విరుగుడికి ఫాగింగ్ చర్యలు చేపట్టాలని, వీధులన్నీ శుభ్రపరచాలని, వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గం వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న డాక్టర్స్, ఏఎన్ఎం, స్టాఫ్‌నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, స్వీపర్స్, వాచ్‌మెన్, సూపర్వైజర్స్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలి : తోట సురేష్

నవతెలంగాణ-నరసింహులపేట

దమ్ముంటే తనను రాజకీయంగా ఎదుర్కోవాలని జిల్లా సమన్వయ సమితి సభ్యులు తోట సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసింహులపేట మండల కేంద్రంలోని యువతను ఎదగనివ్వరా..? మండలంలో ఒక్క వర్గాలకే రాసిచ్చారా..? ఇంత ఇష్టారాజ్యం ఎక్కడ లేదని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. డోర్నకల్ నియోజకవర్గ ప్రదాత డిఎస్ రెడ్యానాయక్ కార్యక్రమాలకు ఫ్లెక్సీలు వేస్తున్నామని, ఎప్పుడు కూడా ఇలా ఫ్లెక్సీలు చింపే నీచ రాజకీయాలు చూడలేదని, ఇలాంటి ఒక దుశ్చర్య జరిగినందుకు బాధపడుతున్నానన్నారు. ఇలాంటి చేతకాని చర్యలకు పాల్పడితే ఇకమీదట ఊరుకునే ప్రసక్తేలేదని తోట సురేష్ హెచ్చరించారు. ఫ్లెక్సీలను చింపిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని నరసింహులపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

ఆగస్ట్ 9,10న మహాపడావ్ విజయవంతం చేయండి - కార్మిక సంఘాల జిల్లా సదస్సు తీర్మానం



నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య, ఏఐటియుసి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శులు రేషపల్లి నవీన్, బిల్లకంటి సూర్యనారాయణ పిలుపు నిచ్చారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో కార్మిక సంఘాల జిల్లా సదస్సుకు ఆకుల రాజు, నర్రా శ్రావణ్, యస్కే.మధార్, కే.భాస్కర్ రెడ్డి, పి.కోటేష్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బిజెపి ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నదని, జాతీయ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచావుకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని, డీజిల్,పెట్రోల్, వంటగ్యాస్,నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డివిరిచిందని విమర్శించారు. పార్లమెంటులో తనకున్న మంద బలంతో మూడు వ్యవసాయ వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా ఆమోదించుకున్నప్పటికీ దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక ఉద్యమంతో ఆ చట్టాలను ఉపసంహరించుకున్నారని తెలిపారు. సామాన్యులపై భారాలు సంపన్నులకు వరాలు అందించే విధంగా తన పెట్టుబడిదారి వర్గ స్వభావాన్ని చాటుకుంటున్నదని, అనేక మంది త్యాగాలు రక్త తరుపునతో సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంట్లో చట్టం చేసిందని వివరించారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి మంగళం పాడిందని, పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తున్నదని, సామాజిక భద్రత కోడ్, వృత్తి సంబంధిత రక్షణ ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్లతో, పీఎఫ్, ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేస్తున్నదని, సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోడ్‌లతో అనాధలుగా మారనున్నారని, కార్మిక వర్గం తిరిగి బానిసత్వంలోకి నెట్టబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ఆస్తులు అన్నింటిని కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని, దీనివల్ల రాబోయే కాలంలో ప్రజలు ఈ సౌకర్యాల కోసం వేలాది రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 5 కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ జిల్లా సదస్సులో తీర్మాణం ప్రవేశ పెట్టారు. ఈ నెల 21 నుండి 14 డిమాండ్లతో జరిగే మహాపడావ్ విజయవంతం కోరుతూ మండల సదస్సులు నిర్వహించాలని, వివిధ రూపాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ఆగష్టు 9,10 తేదీల్లో మండల, జిల్లా కేంద్రంలో జరిగే మహాపడావ్‌ని జయప్రదం చేయాలని కోరారు. తీర్మానాన్ని బలపరుస్తూ ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి శ్రీధర్ మాట్లాడారు. అనంతరం సదస్సు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న నేతలను వేదిక పైకి ఆహ్వానించగా, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి హేచ్.లింగన్న వందన సమర్పణ చేశారు. ఈకార్యక్రమంలో ఆయా సంఘాల జిల్లా నాయకులు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

కామ్రేడ్ జగన్నాథం భవిష్యత్ తరాలకు ఆదర్శం







నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఎం నాయకులు దివంగత నేత పెరుమాళ్ళ జగన్నాథం భవిష్యత్ తరాలకు ఆదర్శం అని సీపీఎం జిల్లా కార్యదర్శి వరద సభ్యులు గునిగంటి రాజన్న అన్నారు. సీపీఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెరుమాండ్ల జగన్నాథం 43వ వర్ధంతి సభ స్థానిక సీపీఎం ఆఫీసులో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్లపు సోమయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా జగన్నాథం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గునిగంటి రాజన్న మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన తుది శ్వాస విడిచే వరకు పోరాడిన ఘనుడు అని కొనియాడారు. జగన్నాథం మిలటరీల్లో ఉద్యోగం కొనసాగిస్తున్న తరుణంలో ప్రజలపై భూస్వాముల ఆగడాలను చూసి తట్టుకోలేక సీపీఎం పార్టీ పోరాటాలకు ఆకర్షితులై 1957లో సీపీఎం పార్టీలో చేరి పేద ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసిన పేదల నాయకుడన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి ఆనాడు గీతా కార్మికుల ఎదుర్కొంటున్న రాజు వ్యవస్థను రద్దు చేపించి సొసైటీలను ఏర్పాటు చేయించడంలో కీలక పాత్ర పోషించాడన్నారు. అదేవిధంగా భూమిలేని నిరుపేద రైతులకు ప్రభుత్వ భూమిని సమిష్టి వ్యవసాయ క్షేత్రాలుగా ఏర్పాటు చేసి ఆనాటి కలెక్టర్ కాకి మాధవరావు సహకారంతో మహబూబాబాద్ తాలూకాలో ఎర్రబెల్లి గూడెం, నైనాల, ముడుపుగల్లు, రాజోలు తదితర గ్రామాలలో భూమిని నిరుపేదలకు పంపిణీ చేయించిన ఘనుడన్నారు. ఈ తరుణంలో మానుకోట తాలూకాలో పేదల పక్షాన రైతుల పక్షాన కార్మికుల పక్షాన కూలీల, వృత్తిదారుల పక్షాన నిలబడి ఎదుగుతున్న పెరుమాళ్ల జగన్నాథంను చూసి ఓర్వలేక కాంగ్రెస్ నక్సలైట్ గుండాలు అతికిరాతకంగా దాడి చేసి చంపారు. భౌతికంగా జగన్నాథం చనిపోయిన వారి ఆశయాలను మనమందరం కొనసాగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు వంగూరి రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, కార్యదర్శి కుంట ఉపేందర్, పట్టణ కమిటీ నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, రావుల రాజు, చీపిరి యాకయ్య, చాగంటి భాగ్యమ్మ, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, తోట యాకన్న తదితరులు పాల్గొన్నారు.

గుర్తూరులో జగన్నాథం వర్ధంతి సభ...

తొర్రూర్ రూరల్ : నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన కామ్రేడ్ పెరుమాండ్ల జగన్నాథం ఆశయాల సాధన కోసం కృషి చేద్దామని తొర్రూరు సీపీఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్, నెల్లికుదురు సీపీఎం మండల కార్యదర్శి, పెరుమాండ్ల జగన్నాథం రెండవ వారసుడు పెరుమాండ్ల తిలక్ బాబులు అన్నారు. సోమవారం మండలంలోని గుర్తురు గ్రామంలో సీపీఎం గ్రామ పార్టీ కార్యదర్శి గుద్దేటి సాయిమల్లు అధ్యక్షతన నిర్వహించిన కామ్రేడ్ పెరుమాండ్ల జగన్నాథం 43వ వర్ధంతి సభలో సీపీఎం పార్టీ నాయకులు అభిమానులు గ్రామస్తులు జగన్నాథం స్తూపం దగ్గర వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎండీ యాకూబ్, పెరుమాండ్ల తిలక్ బాబులు మాట్లాడుతూ కామ్రేడ్ జగన్నాథం చనిపోయిన వారి ఆశయాలను కొనసాగిస్తూ నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసమే కామ్రేడ్ జగన్నాథం ఎత్తిన జెండాను విడువబోమని.. వారి ఆశయాలను కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.

ఈ వర్ధంతి సభలో కంటాయపాలెం గ్రామ ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, సీపీఎం సీనియర్ నాయకులు జన్నపురెడ్డి సోమిరెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, జంజీరాల శంకర్, మార్క సాంబయ్య, దర్గయ్య, బోర స్వామి, కొత్త వెంకట్ రెడ్డి, తిమ్మిడి రవి, ఉమ్మ గాని యాకన్న, మునుకుంట్ల స్వాములు,సోమారపురాజు, మిట్ట శ్రీను, గుర్రం సారయ్య ఎదులూరి సాయిలు, సత్యం, కామ్రేడ్ జగన్నాథం కుమారులు మధుబాబు లక్ష్మీ, లెనిన్, కూతురు పుష్పలత, మనుమలు, మనుమరాండ్లు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : కామ్రేడ్ పెరుమర్ల జగన్నాథం వర్ధంతిని ఘనంగా నిర్వహించినట్లు సీపీఎం మండల నాయకుడు పెరుమాండ్ల పుల్లయ్య తెలిపారు. అమరుడు పెరుమాండ్ల జగన్నాథం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా సోమవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామరాజు, సమయం, బాణాల యాకయ్య, తోట నరసయ్య, బత్తిని వెంకన్న తదితరులు పాలొన్నారు.

ఉచిత విద్యుత్ పేరుతో దోపిడీ

కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ పేరుతో ఎనిమిది వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని, రైతులకు రుణమాఫీ చేయక పోవడంతో రైతుల ఖాతాలు హెూల్డ్‌లో పడ్డాయని, డబ్బులు తీసుకునే పరిస్థితి లేకుండా పోయిందని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ, ఎస్టీ కమిటీ ఆలిండియా జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ విమర్శించారు. సోమవారం మహబూబాబాద్‌లో బెల్లయ్య నాయక్ క్యాంపు కార్యాలయంలో విలేక రుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ డిక్లరేషన్ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఎలాంటి పథకాలు లేకుండా పోయాయని, రాష్ట్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణలో మండలాల్లో నిర్మించిన రైతు వేదికలు రైతుల సమస్యలు చర్చించేందుకు మాత్రమే కట్టారని అవి రాజకీయ వేదికలు కాదని రైతు వేదికలలో రాజకీయ సమావేశాలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ప్రైవేటు సంస్థల నుంచి కొనుగోలు చేసే విద్యుత్తులో భారీగా ముడుపులు సీఎంకు ముడుతున్నాయని, రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్తులో 8000 కోట్ల రూపాయల అవినీతి ఉందని ఈ విషయంపై చర్చించేందుకు తాను సిద్ధమని సవాల్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య, కాంగ్రెస్ అనుబంధ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న, మాజీ జెడ్పిటిసి జన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మేకల వీరన్న, ముల్లంగి ప్రతాపరెడ్డి, రామిశెట్టి వీరేందర్, నారోజు సత్య, మనోరమా, రాము, వెంకట్ పాల్గొన్నారు.

రైతు భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతు మరణిస్తే కుటుంబం ఇబ్బందులు పడకూడదన్న సమున్నత లక్ష్యంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా సీఎం కేసీఆర్ రైతు భీమా పథకాన్ని ప్రవేశపెట్టారని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని మీదికొండ గ్రామానికి చెందిన శివరాత్రి మల్లయ్య అనే రైతు ఇటీవల మృతి చెందారు. రైతు భీమా పథకం ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కును సోమవారం మృతుడి భార్య శివరాత్రి పూలమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భీమా రైతులకు కొండంత ధీమా అందిస్తొందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపిపి కందుల రేఖాగట్టయ్య, కో ఆర్డినేటర్ ఆకుల కుమార్,నాగరబోయిన శ్రీరాములు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, రైతు కో ఇంచార్జీ తోట వెంకన్న, ఏఎంసి వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, సరితా, నాయకులు జోగు కుమార్, జ్యోతి రెడ్డి, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పాలనలో దివాలా తీసిన రైతులు

రుణమాఫీ కంటే రైతులకు ఎక్కువ చేశాం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రైతాంగం దివాలా తీసిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి విద్యుత్తు వినియోగంపై చేసిన ఆరోపణలకు నిరసనగా సోమవారం మండలంలోని ముత్తారం రైతువేదికతో పాటు పాలకుర్తిలో గల శ్రీసోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో రైతుబంధు సమితిమండల కన్వీనర్ వీరమనేని యాకాంత రావు అధ్యక్షతన రైతన్న సమావేశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ 24 గంటల నిరంతర విద్యుత్ వ్యవసాయ రంగానికి అందిస్తుంటే పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులను కించపరిచే విదంగా కుట్రలు చేస్తున్నాడన్నారు. రైతాంగానికి మూడు నుండి ఎనిమిది గంటల కరెంటు సరిపోతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం పట్ల ఆయన ఖండించారు. విద్యుత్ సమస్యపై కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడితే గ్రామాల్లో తరిమికొట్టాలని రైతులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు ఎన్నికల హామీలో లేనటువంటి పథకాలను రుణమాఫీ కంటే ఎక్కువ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ జరుపుల బాలునాయక్, నాయకులు చింతకింది ఉపేందర్, కత్తుల యాకయ్య, పాలకుర్తి ఎంపీటీసీ పురుషోత్తం, ధార శంకరయ్య, బత్తిని గోపాల్, కోనూరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

రైతులకు ఉచిత కరెంటు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ సోమవారం కేసముద్రం మండలం ఉప్పరిపల్లి గ్రామ రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఒడిలో రైతులు ప్రశాంతంగా ఉన్నారని,అదికాంగ్రెస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. రైతు రాజ్యం చేయడమే లక్ష్యంగా రైతులకు 24 గంటల కరెంటు రైతు బీమా రైతు బంధు రైతు రుణమాఫీ చేసి రైతుల పాలిట దేవుడుగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ ఇంచార్జి సర్పంచ్ ఎలబోయిన సారయ్య, స్టేట్ మార్కుఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, జడ్పీటిసి శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు, మండల అధ్యక్ష కార్యదర్శులు నజీర్ అహ్మద్,కమాటం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, మోడెం రవీందర్, యాకుబ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వర చారి, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, రైతు కోఆర్డినేటర్‌లు, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు, రైతులు పాల్గొన్నారు.



పెద్ద చెరువు కాలువను సందర్శించిన అఖిలపక్షం

నవతెలంగాణ-బయ్యారం

పెద్ద చెరువు శిథిలావస్థలో ఉన్న కాలువలను మండల అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు సోమవారం పరిశీలన కోసం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అనంతరం అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు సీపీఎం జిల్లా నాయకులు మండ రాజన్న, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ తుడుం వీరభద్రం, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు జగ్గన్న, ప్రతిఘటన జిల్లా కార్యదర్శి ఎస్కే సైదులు, టిడిపి నాయకులు నామ బాబురావులు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు బయ్యారం పెద్ద చెరువుకు అనుసంధానం చేసి బ్యాలెన్స్ రిజర్వాయర్‌గా చేస్తామని ప్రకటించిన శంకుస్థాపన చేసిన సీఎం కేసీఆర్ హామీని నేటికి నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. మండలంలో జెడ్పిటిసి, జెడ్పీచైర్మన్‌గా, జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే హరిప్రియ ప్రజా ప్రతినిధులు ఉన్నప్పటికీ బయ్యారం చెరువు అభివృద్ధికి నోచుకోకపోవడం, ఎక్కడ చేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉందని వారు విమర్శించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ బయ్యారం పెద్ద చెరువు కాలువలు పూర్తిగా గండ్లపడి తూము శిథిలావస్థలో ఉన్నాయని, అయినప్పటికీ ఇరిగేషన్ అధికారులు, పనులు ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళనలకు గురవుతున్నా, ప్రజా ప్రతినిధులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరించడం బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడం హాస్యాస్పదమన్నారు. మండల అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో దశల వారీ ఆందోళనలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినప్పటికీ నేటికీ పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధి అర్థమవుతుందని, ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించి ఆందోళనలో చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయిని శ్రీనువాస్, పెద్దినగని వెంకటేశ్వర్లు, నూతక్కి భూషణరావు, బిందెలు కళింగ రెడ్డి, నూతక్కి మధుసూదన్, తిరుపతిరావు, రమణారెడ్డి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన పెరుకుల సంఘం నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ జిల్లా పెరిక సంఘ కుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించడానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సానుకూలత వ్యక్తపరిచారని జిల్లా అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో జిల్లా సంఘానికి పెరిక కుల ఆత్మగౌరభవనం కొరకు రెండు ఎకరాల స్థలం కేటాయించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును జిల్లా కమిటీ, గ్రామ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా సంఘం తరపున హనుమకొండలోని క్యాంప్ కార్యాలయంలో కలవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన మంత్రి మీ భవనానికి సరిపడా స్థలాన్ని జిల్లా కేంద్రంలో కేటాయించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని సన్మానించి పూల బొకే అందించామన్నారు. జిల్లా అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ, వారి కార్యవర్గం సభ్యులు మంత్రితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు ఆశయాల సాధనలో కుల సంఘాలను ప్రోత్సహించడంలో భాగంగా వెంటనే రెండు ఎకరాల స్థలాన్ని జిల్లా కేంద్రంలో కేటాయించాలని రాష్ట్ర మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవ అధ్యక్షులు పేరం రాము సహకారంతో విజ్ఞప్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారు బోడకుంటి మల్లయ్య, గౌరవాధ్యక్షులు పేరం రాము, కార్యనిర్వహణ కార్యదర్శి సందేల బాల సిద్దులు, జిల్లా యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్, ఉపాధ్యక్షులు ఈర్ల శివ రాములు,ప్రధాన కార్యదర్శి దొంగరి మహేందర్, సలహాదారు కానుగంటి చందు, ఆర్థిక కార్యదర్శి సుంకరి దిలీప్, మంచాల వెంకటయ్య ముత్తినేని ఉపేందర్, గుండ నాగరాజు, బోడకుంటి తుకారం, చింతం వెంకన్న, యాకయ్య మనీ,శేఖర్, పరశురాములు, మంచాల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నెల్లికుదురు

శ్రీరామగిరి గ్రామంలో గత వారం రోజుల క్రితం తండ్రిని తల్లిని కోల్పోయి ఆనాథలుగా మిగలవద్దు మేము అండగా ఉంటాం అంటూ వరంగల్ ట్రాన్స్కో ఏఈ దార్ల శివ కృష్ణ, గండిపేట ఎస్సై దార్ల శివరాజ్ ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురించి సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి వరంగల్ ట్రాన్స్‌కో ఏఈ దార్ల శివకృష్ణ, వీరి సోదరుడు ఎస్సై దార్ల శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ డోనికాని జ్యోతి సమక్షంలో పది వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి వారికి ఏ ఆపద వచ్చినా కూడా నాకు తెలియజేస్తే మేము వారికి మా వంతు సహకారం అందిస్తామన్నారు. భవిష్యత్తులో కూడా మా వంతు సహాయాన్ని అన్ని విధాల అందిస్తామని చిన్నారులకు మా యొక్క ఫోన్ నెంబర్లను ఇచ్చి ఎలాంటి సమస్య ఉన్న ఏ విధమైన సహకారమైన మా ఇద్దరికీ ఫోన్ చేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డోనికానీ జ్యోతి, స్థానిక వార్డ్ మెంబర్ మాధురి ప్రశాంత్, కత్తుల వెంకటేష్, సంద అనిల్, గోడిశాల ముకేశ్, దుంద్ర వెంకటాద్రి, మాదరి సంజీవ, దీలీప్, అభినష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

కాంగ్రెస్ మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మురళి నాయక్



నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడ మే నా లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మండలంలోని జామ తండా, నల్లగుట్ట తండా గ్రామాలలో గడప గడప పర్యటించారు. అనంతరం బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో మృతుడు చింతకుంట్ల వెంకన్న కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఇంటికి అందించే సిలిండర్ 500 కే ప్రభుత్వం ఇస్తుందని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల ఇచ్చి పేదవాడి సొంత ఇల్లు కల నెరవేర్చేందుకు తోడు ఉంటుందని, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందిస్తుందని చెప్పారు. పేద ప్రజల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లక్ష్మ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేశం, కాచికల్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఇట్టి దేవేందర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్,ఆలేరు ఎంపీటీసీ షైనాజ్-నజీమ్, ప్యాక్స్ డైరెక్టర్ సతీష్,మండల నాయకులు ఏళ్ళరెడ్డి, యూత్ మండల పార్టీ అధ్యక్షులు గోగుళ అశోక్,గ్రామయూత్ అధ్యక్షులు పిడుగు రాము, యూత్ నాయకులు శ్రీనివాస్,సుధాకర్,ఉపేందర్, రాజు, శివ, బాను, శ్రీకాంత్, ముకేశ్, గణేష్, ఎస్టీ సెల్ భాస్కర్, చేన్నబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతు మండల ఇంచార్జీగా తోట వెంకన్న

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని రంగరాయి గూడేంకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట వెంకన్నను రైతు మండల ఇంచార్జీగా నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తెలిపారు. మండల ఇంచార్జీగా ఉన్న చింతకుంట్ల నరేందర్ రెడ్డి రైతు సమావేశాలకు ఆహ్వానించామని, ఆరోగ్య రీత్యా హాజరు కాలేకపోతున్నానని తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేటీఆర్ పిలుపు మేరకు రైతువేదికల వద్ద జరిగే కార్యక్రమాలు సజావుగా సాగాలని రానున్న నాలుగు నెలల కాలంలో రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు చేసే కార్యక్రమాలకు తోట వెంకన్నకు ఇంచార్జీగా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో పదవి కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయాలు సనాతన ధర్మానికి ప్రతిరూపాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

దేవాలయాలు భారతీయ సనాతన ధర్మానికి ప్రతిరూపాలని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం చౌడేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మఠం రాజేష్ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని అన్ని రకాల కూరగాయలతో అలంకరించారు. దేవాంగ కులసంఘం ఆధ్వర్యంలో నిర్వహించి అమ్మవారి జయంతి వేడుకలకు కార్పొరేటర్ శివకుమార్, కుల సంఘం ప్రతినిధులు హాజరై అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమంలో దేవాంగ కుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పోలాస నాగభూషణం, నాగుల నాగేందర్, నాగుల చంద్రమౌళి, రెబ్బ రాజశేఖర్, బెనికి సురేష్, నాగుల ఓంప్రకాష్, లిక్కి రవికుమార్, వెంకటేశ్వర్లు, పోలాస సురేష్, ప్రభాకర్, ఉమాశంకర్, నాగేందర్, వినయ్, వెంకటేష్, భక్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరికలు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్



మండలంలోని సాయిరెడ్డిపల్లెకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సాయిరెడ్డిపల్లె ఎంపీటీసీ బండారుపల్లి వినయకుమారిశ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు లింగాల అశోక్, సన్నాయిల శ్రీనివాస్, సన్నాయిల రాజు, నకిరెడ్డి కుమారస్వామి, మోహన్‌లకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలోసాయిరెడ్డిపల్లె రైతు సమితి కన్వీనర్ మేడిద శ్రవణ్‌కుమార్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ దొనికెన సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

19న వెజిటేరియన్ 2కే రన్

నవతెలంగాణ-హన్మకొండ

జూలై 19న హనుమకొండలో జరిగే వెజిటేరియన్ మూమెంట్ వెజిటేరియన్ 2కే రన్‌ను జయప్రదం చేయాలని నేషనల్ వెజిటేరియన్ మూమెంట్ నిర్వాహకులు ఆచార్య దివ్య శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం వారు వివిధ స్వచ్ఛంద సంస్థల అధిపతులు, వాకర్స్ అసోసియేషన్ నాయకులతో కలిసి వరంగల్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు. 19న ఉదయం 6గం నుండి 9గం వరకు శాఖాహారం అమృతాహారం-మాంసాహారం విషాహారం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా శకాహరిగా మారాలన్న సంకల్పంతో నేషనల్ వెజిటేరియన్ రన్ లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మూమెంట్ నిర్వహణలో వివిధ స్వచ్ఛంద సంస్థల సౌజన్యంతో వరంగల్ పట్టణం మొట్ట మొదటి వెజిటేరియన్ 2కే రన్‌ను నిర్వహిస్తున్నామని ఆర్ట్స్ కాలేజీ నుండి పబ్లిక్ గార్డెన్స్ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొనే వారందరికీ ఉచితంగా టీషర్ట్, అల్పాహారాన్ని ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 1000 మంది పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో దివ్య శ్రీనివాస్, కిషన్ రా రవీందర్, బూర రామచందర్, పి.ఉపేందర్‌రెడ్డి,టి.శ్రీనివాస్,తడక కుమారస్వామి, నిమ్మల శ్రీనివాస్, టీవీ.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నారుమడిలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మందు స్ప్రే

నవతెలంగాణ-శాయంపేట

వరి పంటసాగు కోసం పోసిన నారుమడిపై గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మందు స్ప్రే చేయడంతో నారు ఎండిపోయిన సంఘటన సోమవారం మండలంలోని మైలారంలో వెలుగు చూసింది. బాధిత రైతు కథనం ప్రకారం.. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన చల్ల తిరుపతిరెడ్డి తనకున్న 5 ఎకరాలలో వరి పంట సాగు చేయడానికి గత 25 రోజుల క్రితం వరి నారు మడి పోసాడు. నారు ఏపుగా ఎదగడంతో సోమవారం నాట్లు వేయడానికి సిద్ధపడ్డాడు. ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నారుమడిపై గడ్డి మందు స్ప్రే చేయడంతో మొత్తంగా ఎండిపోయింది. సోమవారం నాట్లు వేయడానికి నారు మడిని వద్దకు వెళ్లగా ఎండిపోయి కనిపించింది. దీంతో రూ.50 వేల నష్టం వాటిల్లినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మనస్పర్ధలతో పంటలను నాశనంచేయకూడదని బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

టిఆర్ఎస్ నాయకుడి మృతిపట్ల సంతాపం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని ఇంద్రనగర్‌కు చెందిన టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంకూరి భద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ మంచి కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని భద్రయ్య కుటుంబాన్ని అన్నివేళలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపీపీ మేకల స్వప్న టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోడిశాల సమ్మయ్య గౌడ్, రైతుబంధు మండల కన్వీనర్ పోరెడ్డి రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తంగడ నగేష్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, నాయకులు ఎల్తూరి స్వామి, గోల్లే మహేందర్, వెంకటేష్ యాదవ్, సర్పంచులు కుడితాడి అనితరాజు, రమాప్రసాద్, భాస్కరరావు, ఎంపీటీసీ బొంకూరి రజిత రవీందర్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వృద్ధులకు, వితంతువులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 32వ డివిజన్ లో సోమవారం జన్ను విజయ్ కుమార్ రెండవ వర్ధంతి సందర్భంగా జాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వద్దులకు, వితంతువులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నువ్వుంటే చాలు మినిస్ట్రీ ఫౌండర్ రెవ.కొమ్ము విజయ్ కుమార్ మాట్లాడుతూ జాయ్ ఫౌండేషన్ కరోనా సమయంలో ఎంతోమంది పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఆదుకున్నారని గుర్తు చేశారు. ఫౌండేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ జాయింట్ సెక్రెటరీ సందేల లాజర్, జన్ను మాణిక్యం, సరళ మాణిక్యం, విజయ్ కుమార్, అశోక్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని రాజుపేట రాజుకు ఇటీవల గుండెపోటు రాగా హాస్పటల్‌లో చేరి చికిత్స పొంది ఇంటికి రాగా సోమవారం సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు పరామర్శించి ఆర్థికసహాయంచేశారు. ఈ పరామర్శలో ఎంపీటీ సీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్థన్, బీఆర్ఎస్‌మండల రైతు సంఘం అధ్యక్షుడు వెంకట్రాజ్యం, బోట్ల శ్రీకాంత్, అడేపు మధు ఉన్నారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

నవతెలంగాణ-దామెర



కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని టీపీసీసీ సభ్యులు, పరకాల ఇంచార్జీ ఇనుగాల వెంకట్రామి రెడ్డి అన్నారు. మండలంలోని దుర్గంపేటలో మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా వెంకట్రామిరెడ్డి హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి పేద ప్రజలకు ఒరిగిందేమి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇందిరమ్మ రాజ్యం రావాలన్నా, భవిష్యత్తు మారాలన్నా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన తెలిపారు. కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు వివరించాలని సమిష్టి కృషితో పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలన మరో నాలుగు నెలలు మాత్రమే ఉంటుందని తర్వాత పాతదేయడం ఖాయమని అన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు కార్యకర్తలు ఉత్సవంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్, దామర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలపాక శ్రీనివాస్, కూనమల రవీందర్ , జన్ను స్వప్న, రాంచందర్, దుబాసి కవిత రాజేందర్, దామెర శంకర్, మహిపాల్‌రెడ్డి, కిన్నెర కోటి, నల్ల రాజు, జన్ను కిరణ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఎంజేపీ ఆర్‌జేసీ సెట్ కౌన్సిలింగ్

సెట్ రాయని వారికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు

వరంగల్ ఆర్‌సీఓ మనోహర్‌రెడ్డి వెల్లడి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎంజేపీ ఆర్‌జేసీ సెట్ ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులకు జిల్లాలోని ఎల్లాపూర్, కరుణాపురం మహాత్మా జ్యోతిరావుపూలే రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలలో మంగళవారం బాలబాలికల ప్రవేశాలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎంజేపీ ఆర్‌సీఓ మనోహర్‌రెడ్డి తెలిపారు. ఎల్లాపూర్ ఎంజేపీలో బాలికలకు, కరుణాపురం ఎంజేపీలో బాలురకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంజేపీ ఆర్‌జేసీ సెట్‌లో ఎంపీసీ గ్రూపు బాలురు బీసీ-డి కేటగిరిలో 39 మార్కులు, ఎస్సీ కేటగిరిలో 36 మార్కులు సాధించిన వారు అర్హులన్నారు. ఎంపీసీ గ్రూపు బాలికలు బీసీ-బి కేటగిరిలో 51 మార్కులు, బీసీ-డి కేటగిరిలో 54 మార్కులు, ఎస్టీ కేటగిరిలో 45 మార్కులు, బైపీసీ గ్రూపు బాలికలు ఎస్సీ కేటగిరిలో 48 మార్కులు, ఎస్టీ కేటగిరిలో 47 మార్కులు, సీఈసీ గ్రూపు బాలికలు ఎస్టీ కేటగిరిలో 45 మార్కులు సాధించిన విద్యార్థులు అర్హులన్నారు.

ఎంజేపీ, ఆర్‌జేసీ సెట్ రాసిన అన్ని కేటగిరిల బాలురు అందరు బీపీసీ, సీఈసీ గ్రూపుల్లో, బాలికలందరూ సీఈసీ గ్రూపులో ప్రవేశాలకు అర్హులని తెలిపారు. అంతేకాకుండా ఎంజేపీ ఆర్‌జేసీ సెట్ రాసి సీటు రాని విద్యార్థులు కూడా కౌన్సిలింగ్‌కు హాజరుకావాలన్నారు. ఇంకా ఏమైనా మిగిలిన సీట్లు ఉంటే మంగళవారం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఎంజేపీ ఆర్‌జేసీ సెట్ రాయని విద్యార్థులకు కూడా 10వ తరగతి జీపీఏ ఆధారంగా సీట్లను భర్తీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. సీట్ల భర్తీ కోసం ఆర్‌సీఓ కార్యాలయానికి ఎవరు కూడా రావద్దని వరంగల్ రీజియన్ కోఆర్డినేటర్ మనోహర్‌రెడ్డి తెలిపారు.

విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



నవతెలంగాణ-హన్మకొండ

విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో పదవతరగతి,ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. సోమవారం హనుమకొండ వోపా కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, విశ్వబ్రాహ్మణ వైద్యులకు సన్మానాలు, కేయూ విశ్రాంత ఆచార్యులు కొక్కొండ విజయబాబుకు సత్కార కార్యక్రమం వోపా అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజా రావు అధ్యక్షతన జరిగింది. పదవ తరగతిలో ప్రథమ పురస్కారం బోల్లోజు వైశాలి, ద్వితీయ పురస్కారం సిద్దోజు హంసిక, తృతీయ పురస్కారం ఎటికాల పల్లవికి అందించారు. వీరితో పాటు మరొక ఐదుగురికి కన్సోలేషన్ పురస్కారాలు అందించారు. ఇంటర్మీడియట్‌లో ప్రథమ పురస్కారం బెజ్జంకి సంజన, ద్వితీయ పురస్కారం బాలోజు శ్రీవాస్య, తృతీయ పురస్కారం బెజ్జంకిఅంజనకు అందించారు. వీరితో పాటు మరొక నలుగురికి కన్సోలేషన్ పురస్కారాలు అందించారు. వీరందరికి నగదు పారితోషికం, షీల్డ్, శాలువాతో సత్కరించారు. దీంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో వైద్య వత్తిలో ఉన్న సుమారు 25 మంది వైద్యులను, కేయూ విశ్రాంత ఆచార్యులు కొక్కొండ విజయ బాబు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వోపా వ్యవస్థాపకులు,రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి మాట్లాడుతూ వోపా వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. రాబోయే కాలంలో విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టాలని అందుకు రాష్ట్ర వోపా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. వోపా ఆధ్వర్యంలో నిర్వహించిన,నిర్వహించే కార్యక్రమాల తీరుతెన్నులను వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కష్ణమాచార్యులు మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా వోపా కార్యవర్గం ఏర్పాటైన అనతికాలంలోనే ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన తీరు గర్వనీయమన్నారు. విశ్వబ్రాహ్మణ జాతీయులు వోపానిర్వహించే మంచి కార్యక్రమాలకు అండగా ఉండి ముందుకు నడిపించాలని కోరారు.

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ రాష్ట్ర సంఘం పక్షాన వోపాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వోపా వరంగల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం విశ్వబ్రాహ్మణ జాతీయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కషి చేసి వారి మన్ననలను పొందాలన్నారు. కార్యక్రమంలో వోపా రాష్ట్ర కో కన్వీనర్ కట్టా విష్ణువర్ధన్,పరకాలలోని ఎస్వీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ సిరికొండ శ్రీనివాస చారి,వోపా గౌరవాధ్యక్షులు సంగోజు మోహన్ అసోయేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి,కోశాధికారి శ్రీరామోజు వెంకటేశ్వర్లు,డాక్టర్లు పొలాస రమేష్, వంగల మోహన్ రావు,భరత్ కుమార్,ఆచార్య కొక్కొండ విజయ బాబు,జర్నలిస్టులు సంగోజు రవి,సలేంద్ర రవీందర్, వీణవంక సదానందం,హనుమకొండ జిల్లాఅధ్యక్షులు అలుగోజు కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు నాగసోమేశ్వర్,గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి మహ రాజు భరత్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కర్దెకంటి భారతి,నాయకులు రావుల కొలను రామమూర్తి,ఆకోజు సురేందర్ రావు,పలువురు వైద్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులకు రైతులు బుద్ధి చెబుతారు

నవతెలంగాణ-నడికూడ



రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదని టిపిసిసి అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రైతు సమన్వాయ సమితి మండల కో-ఆర్డినేటర్ సుధాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నడికూడ రైతు వేదిక క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉచిత విద్యుత్ రద్దు కి కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని, ఉచిత విద్యుత్‌కి ఉరివేసేందుకు గాంధీభవన్ కేంద్రంగా జరుగుతున్న కాంగ్రెస్ కుట్రలని రైతులు తిప్పికొట్టాలని, 24గంటల ఉచిత కరెంట్ రద్దు చేసి 3గంటల కరెంట్ మాత్రమే ఇస్తామని చెప్పడం కాంగ్రెస్ దుష్ట విధానాలకి పరాకాష్ట అని, రైతుకి 24గంటల ఉచిత విద్యుత్ ఊపురి లాంటిదని, కటిక కాంగ్రెస్ చీకట్ల కాలాన్ని మళ్ళీ తెచ్చుకుందామా..? చైతన్యవంతమైన తెలంగాణ రైతులు ఆలోచించాలని అన్నారు. అనంతరం బుధవారం జరిగే కార్యక్రమానికి మండల సమన్వాయ కమిటీ సభ్యులు ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, యూత్ నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు నడికూడ చౌటపర్తి ముస్తాలపెల్లి గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షులు బొల్లె భిక్షపతి, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, బిఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు నందికొండ జయపాల్ రెడ్డి, పాడి ప్రతాప్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్ లు సాధనందం, సతీష్, పిఎసిఎస్ డైరెక్టర్ సతీష్ రావు, బిఆర్ ఎస్వీ మండల కో ఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి, బీసీసెల్ మండల ప్రధాన కార్యదర్శి రసమళ్ళ మల్లికార్జున్, గుడికందుల శివ, దురిశెట్టి వెంకటేష్, గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లో విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా, అలాగే విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.ప్రధానంగా మండలం లో 6 సబ్ స్టేషన్‌లు ఉన్నాయి.కానీ సిబ్బంది కొరత మాత్రం తీవ్రంగా ఉంది.ఇప్పుడు వర్షాకాలం కావడంతో ప్రమాదాలు సంభవించకుండా విద్యుత్ సిబ్బంది అందుబాటులో వుండాలని కోరుతున్నారు. ఇంకో ప్రధాన సమస్య మాటిమాటికీ కరెంటు కోతలు విధించడం మూలంగా ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో ప్రతీ రోజు ఎక్కడో ఒక చోట విద్యుత్ ప్రమాదాలు సంబంధిత విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతోనే జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు.ప్రధానంగా ప్రమాదాల నివారణకు ప్రజలకు అందుబాటులో వుంటూ అవగాహన కల్పించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

హామీలు నెరవేర్చని చేతగాని ప్రభుత్వం



నవతెలంగాణ-నల్లబెల్లి

ఇచ్చిన హామీలను నెరవేర్చని చేతగాని ప్రభుత్వం వెంటనే రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, పంట నష్టపరిహారాన్ని అందించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని నేషనల్ హైవే 365 పై మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నినాదాలు చేశారు. అనంతరం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలక్షన్లు దగ్గర పడుతున్న తరుణంలో ప్రజలను ఏ విధంగా తమ వైపు తిప్పుకోవాలని తెలియక ప్రజలకు మాయమాటలు చెప్పి నెరవేరని హామీలను గుప్పిస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని రైతులను మోసం చేయకుండా లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. చేతగాని నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు బ్రోకర్ మాటలు మానుకొని వెంటనే రైతులకు న్యాయం చేయాలని లేనియెడల రైతుల పక్షాన కాం గ్రెస్ పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చర్ల శివారెడ్డి, వైనాల అశోక్, ఇస్తారు శేఖర్, మాలోతు చరణ్ సింగ్, పెంతల కొమురారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, రఘుపతి, కొండి అశోక్, గుండ్లపహాడ్ సర్పంచ్ కట్టయ్య, క్లస్టర్ ఇన్చార్జీలు జిల్లా మునీందర్, ఉపేందర్ రెడ్డి, రామ్మూర్తి, రాజిరెడ్డి, బత్తిని మల్లయ్య, ఇతర మండల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జంగమ సమాజం జిల్లా అధ్యక్షుడిగా గురుమూర్తి గురుదత్తు

నవతెలంగాణ-హసన్‌పర్తి



జంగమ సమాజం హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా హసన్‌పర్తికి చెందిన గురుమూర్తి గురుదత్తు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు ఎంఎస్ఆర్ గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర జంగమ సమాజం అధ్యక్షుడు రుమాళ్ల విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా జంగమ సమాజం ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా గురుమూర్తి గురుదత్తు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోకిలవాయి సురేష్, ప్రధాన కార్యదర్శిగా కొలనపాక గణేష్, కోశాధికారిగా పానుగంటి నాగరాజులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.

అనంతరం ఎన్నికల నిర్వాహకులు పూర్తి కార్యవర్గాన్ని ఎంపికచేసి పూర్తి కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గురు మూర్తి శివకుమార్, జంగమ కులస్తులు పాల్గొన్నారు.

మేపా మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ కాజీపేట మండల కమిటీని జిల్లా అధ్యక్షులు భూమా బిక్షపతి ముదిరాజ్ అధ్యక్షతన సోమిడి పెద్దమ్మతల్లి ఆలయ ఆవరణలో సోమవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ జాతి నిర్మాణంలో ముదిరాజ్ యువతే కీలకం అని,రానున్న రాజ్యం ముదిరాజ్ రాజ్యం కావాలన్నారు. అందుకు గ్రామాల్లో ముదిరాజ్‌లు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.రాజకీయాలకు అతీతంగా విద్య ఉద్యోగ సాధికారత కోసం మెపా పని చేస్తుందని, బీసీ డీ నుండి బీసీఏ రిజర్వేషన్ సాధన కోరకు ముదిరాజులు ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు. రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ ఎంవీకే మల్లిక్ ముదిరాజ్ మాట్లాడుతూ ఏ సంఘం అయిన ఐక్యత అభివృద్ధి సాధించాలంటే ఆట పాట లతోనే సాధ్యం అన్నారు.

మెపా కాజీపేట మండల కమిటీ అధ్యక్షులు కనుకుంట్ల రవిముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నూనే శివకుమార్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు సుంచు శేషాద్రి ముదిరాజ్, సుంచు రఘునాథ్ ముదిరాజ్,రావుల నిఖిల్, సంయుక్త కార్యదర్శు సుంచు రాజు,శీలం రమేష్, గోనెల శ్యామ్, కార్యవర్గ సభ్యులు సుంచు అశోక్, సింగారపు కుమార్, మండల కోశాధికారి పెద్దమ్మ శ్రీనివాస్ ,గౌరవ సలహాదారుగా రావుల కుమారస్వామిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నీరటి రాజ, జిల్లా ఉపాధ్యక్షులు సుంచు ప్రశాంత్, శ్యాంసుందర్,పిట్టల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్, రమేష్, సతీష్, ప్రభాకర్, సత్తయ్య చంద్రశేఖరు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్ది కలిసిన రెడ్లవాడ యువత

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

మండలంలోని రెడ్లవాడకు బీఆర్ఎస్ యువనాయకులు ఆవుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ బర్ల వీరభద్రయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు గడిదాసు వేణుగోపాల్‌లు సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కలిసారు. నర్సంపేట మెడికల్ కళాశాల మంజూరుపట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఎస్ఎస్ కన్వీనర్ జయరాం, శ్రీనివాస్, గద్దర్ పాల్గొన్నారు.

చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన కేంద్రం

నవతెలంగాణ-హనుమకొండ

2023 సంవత్సరాన్ని కేంద్ర ప్రభుత్వం చిరుధాన్యాల ఏడాదిగా ప్రకటించింది. ఈ సందర్భంగా సోమవారం జిల్లా మహిళ మోర్చ, రికార్డ్ సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో హనుమకొండ హంటర్ రోడ్ లోనీ వేద ఫంక్షన్ హాల్ లో జరిగిన చిరుధాన్యాల మీద అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ సేవా సంస్థ సెంట్రల్ కోఆర్డినేటర్ కుసుమ కవిత, సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్, మహిళ మోర్చ నాయకులు తులసి, కవిత, సులోచన మంజుల, తదితరులు పాల్గొన్నారు.

రైతు దీక్ష ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మట్టెవాడ

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం రైతు దీక్ష వరంగల్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించడం జరుగుతుందనీ బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి తెలిపారు. సోమవారం శివనగర్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగానికి భారత రాష్ట్ర సమితి వ్యతిరేకంగా పనిచేస్తుందని టిఆర్ఎస్ పార్టీ రైతు వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా బిజెపి రైతుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు ఈ పోరాటంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుసుమ సతీష్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, బాకం హరిశంకర్, ఎరుకల రఘునాథ రెడ్డి, సుమన్, బైరి శ్యామ్, అడిపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఐని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వరికెల

నవతెలంగాణ-నడికూడ

పరకాల నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జూపల్లి వెంకటరత్నం ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన సందర్భంగా మొక్కఅందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ బిసి రైతు సంఘం అధ్యక్షులు వరికెల కిషన్ రావు, నాగూర్ల యువసేన నాయకులు లోకెటి నగేష్. కార్యక్రమంలో వంకే రాజు, బోరగాని రవీందర్, జీర్ల కుమార్, బిఆర్ ఎస్ పార్టీ నడికూడ సోషల్ మీడియా అధ్యక్షుడు రాజెష్ తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-శాయంపేట

ప్రకృతిలో అహ్లాదకర వాతావరణంలో పెరిగే వన్య ప్రాణులను వేటాడి చంపివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు మారపల్లి సునీల్ అన్నారు. శాయంపేట గ్రామానికి చెందిన ఏశిరెడ్డి కుమార్ తాళ్లకుంట్ల చెరువు సమీపంలో సోమవారం వన్య ప్రాణులైన కొంగను వేటాడి చంపి చికెన్ సెంటర్ కు తీసుకొని రాగా పక్క సమాచారం మేరకు సునీల్ వెళ్లగా వేటగాడు కుమార్ పారిపోయినట్లు తెలిపారు. గతంలో కూడా పలుమార్లు వన్యప్రాణులను వేట వద్దని హితబోధ చేసినట్లు తెలిపారు. ఇదే విషయమై అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. వన్య ప్రాణులను వేటాడితే భారత వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం మూడేళ్ల జైలుశిక్ష, 10 వేల జరిమానా విధించబడుతుందని సునీల్ తెలిపారు.

జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి







నవతెలంగాణ-హసన్‌పర్తి

పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి న్యాయం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు నేదునూరి రాజమౌళి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు జరుగుతున్న నిరసన దీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించి సంఘీభావాన్ని ప్రకటించి మాట్లాడారు. అరకొర వేతనాలతో అనేక అసౌకర్యాల మధ్య గ్రామపంచాయతీ కార్మికులు నిత్యం బాధ్యతలునిర్వహిస్తూ పంచాయితీలకు వెన్నెముకగా ఉంటున్నారని ఇట్లాంటి వారి హక్కులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కారోబార్‌లు, బిల్ కలెక్టర్‌లు, స్వీపర్‌లు, ఎలక్ట్రీషియన్‌లు, వాటర్‌మెన్‌లు, డ్రైవర్లు ఐక్యంగా సమ్మె చేస్తూ నిరసన దీక్షలు కొనసాగిస్తూ హక్కుల సాధన కోసం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. దళితులు, బహుజనులు మాత్రమే పంచాయతీ కార్మికులుగా కొనసాగుతున్నారని అందుకే రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేసి స్వీపర్లకు రూ.15,600 బిల్ కలెక్టర్లకు, కారోబార్లకు రూ.19500, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలతో కలుపుకొని ప్రతి నెల రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలని లేనిచో జేఏసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈనెల 18న ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని, 19న వివిధ పార్టీల ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, 20వ తేదీన కుటుంబ సభ్యులతో కలిపి సమ్మె తీవ్రతరం చేయాలని, 21వ తేదీన చలో కలెక్టరేట్ ముట్టడి ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవడానికి కార్మికులంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కలుస్తే గెలుస్తాం, చీలిపోతే ఓడిపోతాం... అందుకే ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు, ఇతర మిత్రపక్ష కార్మిక సంఘాలతో ఐక్యపోరాటాలు కొనసాగించడం హర్షదాయకమన్నారు. ఈ రాస్తారోకోలో సీపీఎం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కయ్య మాట్లాడుతూ మీ ఉద్యమానికి మా రైతు సంఘం తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని అధైర్య పడకుండా సమస్యల పరిష్కారం కోసం మరింత ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చాతల్ల సదానందం, పంచాయతీ కార్మికులు తగరం శివ, కె.నరేష్, పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు బండి రమేష్, కార్యదర్శి కుక్కమూడి నరేష్, కూకట్ల కుమారస్వామి, రావుల రాజు, రాధా, శోభ, రాజేశ్వరి, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, కార్మిక సంఘాలకు ఏఐటీయూసీ సంఘీభావం

ఐనవోలు : తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఐనవోలు మండల గ్రామ పంచాయతీ జేఏసీ నాయకులు కొత్తూరు ఏసోబు, గ్రామ శాఖ అధ్యక్షులు కొండేటి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట యాకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమ్మె12వ రోజుకు చేరుకుంది. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా అధ్యక్షులు బొక్క రాజు, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాలోతు శంకర్ లు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల హక్కుల సాధనకే చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు.

జీపీ సిబ్బందికి సీపీఎం, సీఐటీయూ సంఘీభావం

నల్లబెల్లి : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం సిపిఎం, సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి సంఘీభావం తెలిపారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ప్రయత్నం చేస్తుందని అన్నారు. లేచింది మొదలు కార్మికులు తమ ఇల్లు వాకిలి ఊడ్చుకోకుండానే గ్రామాల్లో చెత్త చెదారం, కాలువలు, నీటి వసతి, విద్యుత్తు, డంపింగ్, ఇతర పనులు చేయడం జరుగుతుంది. విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం జరిగితే వారికి ఇన్సూరెన్స్ లేదు. ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్, అందించాలని, ఉద్యోగ భద్రత, పిఎఫ్ అందించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో శుభ్రత ఉంటేనే ఆరోగ్యం ఉంటుందని మర్చిపోకుండా ప్రభుత్వం వారి కోరికలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ కార్యదర్శి భయ్యా కుమార్, బొడిగె సమ్మయ్య, విస్లావత్ రవి, ఈర్ల అనిల్, రాజు, పోషాలు, మండల గ్రామ పంచాయతీ అధ్యక్షుడు ఎండి యాకుబ్ పాషా, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బ్రహ్మం, తరుణ్, చక్రపాణి, స్వప్న పాల్గొన్నారు.

జీపీ కార్మికుల రాస్తారోకో

పర్వతగిరి : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి అని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు నకిరేకంటి రాం చందర్ ఆధ్వర్యం లో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి చౌరస్తా వరకు జీ పీ కార్మికులు ర్యాలీ నిర్వహించారు.అలాగే అంబేద్కర్ సెంటర్లో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్యం కోసం నిరంతరం కృషి చేసే కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల జీపీ కార్మికులు పాల్గొన్నారు.

ఫిర్యాదు దారులకు ధైర్యాన్ని కల్పించాలి : డీఎస్పీ



నవతెలంగాణ-కొత్తగూడ

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందిస్తూ, మర్యాదగా ఉంటూ ఫిర్యాదుదారులలో కాన్ఫిడెన్స్ డెవలప్ అయ్యే విధంగా ధైర్యాన్ని కల్పించాలని డీఎస్పీ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కొత్తగూడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గుంజేడు ముసలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28 నుండి ఆగస్టు 3 వరకు ఉన్న మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ మావోయిస్టులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ ప్రతిభావంతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం రానున్న ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆయన వెంట కొత్తగూడ ఎస్ఐ నగేష్, గంగారం ఎస్సై దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ స్టార్ యూత్ అధ్వర్యంలో శ్రమదానం



నవతెలంగాణ-గార్ల

మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలోని సుందరయ్య కాలనీలలో విద్యుత్ సరఫరాకు పదే పదే అంతరాయం కలిగిస్తున్న చెట్లను సోమవారం రెడ్ స్టార్ యూత్ అధ్వర్యంలో తొలగించి శ్రమ దానం చేశారు. కాలనీలో విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు అనుకుని ట్రాన్స్ ఫార్మర్ పై అధిక లోడ్ పడి పదే పదే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న నేపథ్యంలో చెట్లు, కొమ్మలను తొలగించారు. కాలనీలో మరొక చోట ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులకు గురైందని ప్రస్తుత వర్షాకాల సీజన్ కావడంతో కాలనీ, తండ వాసులకు ఇబ్బంది లేకుండా మరమ్మత్తులకు గురైన ట్రాన్స్ ఫార్మర్ ను తక్షణమే మరమ్మత్తులు చేపట్టి విద్యుత్ సమస్యను తీర్చాలని కోరారు.శ్రమదానం చేసిన వారిలో వి.ప్రణయ్ కష్ణ, ఎస్.రవీందర్, సిహెచ్. కోండల్ రావు, వి.చందు, వి.శ్రీను,బి.నరేష్, సిహెచ్. వెంకటేష్, సిహెచ్, సుధీర్, కె.రాంబాబు, చిన్న వెంకటేష్, తేజ్ కుమార్ తదితరులు ఉన్నారు.



సామాజిక ఆరోగ్య కేంద్రంలో ... స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని విభాగాలకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట స్పెషలిస్ట్ డాక్టర్ నియమించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్లో ప్రజలకు అనేక వ్యాధుల బారినప్పుడే అవకాశం ఉందన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో సరిపడా సిబ్బంది, డాక్టర్లు లేకపోవడంతో పేద ప్రజలు కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లడం జరుగుతుందని, ప్రభుత్వం వెంటనే సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, స్టాఫ్ నర్సులను నియమించి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రతి విభాగానికి సంబంధించిన ఆర్థోపెడిక్, గైనకాలజిస్ట్, ప్రజలకు అవసరపడే ప్రతి డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పది రోజుల తరువాత జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్ఓ ఆఫీసును పెద్ద ఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు మాటలే తప్ప, ప్రజల ఆరోగ్యం పై చిత్త శుద్ధి లేదన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం కార్పొరేట్ స్థాయిలో భవనం కనబడడం తప్ప, అందులో ప్రజలకు ఉపయోగపడే డాక్టర్ లేరని తెలియజేశారు. వెంటనే డాక్టర్లను నియమించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి షబానా, కాట సుధాకర్, గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్, వెంకటమ్మ, సిద్ధం సోమన్న,జిల్లెల్ల శ్రీనివాస్,నీరెడ్డి కొమురయ్య, గుండెబోయిన రోజా, రాపర్తి ఊర్మిళ, ఎర్ర రవి, సీపీఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత తెమడ పరీక్ష క్యాంప్



నవతెలంగాణ-నర్సింహులపేట

మండలంలో ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం నందు టిబి (ఎసిఎఫ్) తెమడ పరీక్ష క్యాంపు నిర్వయించడం జరిగినది ఈ క్యాంపులో వివిధ గ్రామాల నుండి అనుమానిత 40 మంది క్షయ రోగులనుండి తెమడ సేకరించి సాంపిల్స్‌ను తొర్రూర్ డివిజన్ ప్రభుత్వ హాస్పిటల్‌లో గల ట్రూనాట్‌పరీక్షా (క్షయ రోగ నిర్ధారణ) కొరకు పంపించి నిర్ధారణ కావించబడిన రోగులను గుర్తించి వారికి వెంటనే ఉచిత వైద్యం అందిజేయడం జరుగుతుంది.ఈ విధంగా రెండు మండలాలలో ఉచిత తెమడ పరీక్షా క్యాంపులు ప్రతి నెల 4 సార్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తగా క్షయ వ్యాధి 2025 నాటికి లేకుండా చేయడమే లక్ష్యం అని అన్నారు. సోమవారం నర్సింహులపేట క్యాంపులో ఎమ్‌ఎల్ఎచ్‌పి అన్వేష్, వెంకటేశ్వర్లు, టిబి నోడల్ పర్సన్ చలపతిరావు, ల్యాబ్ అసిస్టెంట్ ప్రశాంత్, సిస్టర్స్ ప్రసన్న కుమారి, కృష్ణవేణి, ఆశాలు జ్యోతి, సరస్వతి, శ్రీలత, రజిత, స్వరూప, ఉమా, సుజాత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

చదువే ఆయుధంగా ముందుకు సాగాలి

నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ గుంజపడుగు హరిప్రసాద్



నవతెలంగాణ-మహబూబాబాద్

చదివే ఆయుధంగా నాయి బ్రాహ్మణ యువత ముందుకు సాగుతూ అద్భుతమైన విజయాలు సాధించాలని తెలంగాణ నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ గుంజపడుగు హరిప్రసాద్ పిలుపు నిచ్చారు. నాయి బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (నోపా) మహబూబాబాద్ జిల్లా స్థాయి ప్రతిభా పురస్కారాల సభ స్థానిక గంగపుత్ర భవన్‌లో నాయిబ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక చైర్మన్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగినట్లయితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. నోపా జిల్లా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో రజకులకు వృత్తిపై హక్కును కల్పిస్తూ జీవో ఇచ్చినట్లు నాయీ బ్రాహ్మణులకు కూడా దేవాలయాల్లో ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో వృత్తిపరమైన హక్కును కల్పిస్తూ జీవో చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ విస్మరించిన కేసీఆర్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. నోపా గౌరవ అధ్యక్షులు ఎడ్ల కొమురయ్య,ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు మల్లెల నరసింహారావు మాట్లాడుతూ నోపా ద్వారాఇంత మంచి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, మానసిక ధైర్యాన్ని అందించడానికి ఇలాంటి కార్యక్రమాన్ని ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా హాజరైన ఎస్ఎస్‌సీ విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు, మెమెంటో, సర్టిఫికెట్‌బహుకరిస్తూ వారి తల్లిదండ్రులని శాలువలతో సత్కరించారు. ఇటీవల రెగ్యులర్ కాబడిన కాంట్రాక్టు లెక్చరర్స్ శనిగరం వెంకన్న, మామునూరు తులసీదాస్, ఎడ్ల సుశీల ఏకాంబరం, తూముల లక్ష్మణరావులను ఘనంగా సత్కరించారు. ఈ మధ్య కాలంలో ఉద్యోగాలు పొందిన తూముల అభినయ్, జంపాల పూజిత, విజయ్, అన్నంగి అనిల్, అశ్విని, కొలిపాకఅజయ్, ఎలమందల సుమంత్, మల్లెల వెంకటదుర్గ, సాయి దుర్గ, శ్రీవాత్సవ, ఎర్నాగి వెంకటేష్‌లను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ నేలపోగులదుర్గయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక మల్లయ్య, కోశాధికారి జంపాల యాకయ్య, ఉపాధ్యక్షులు లింగంపల్లి దయానంద్, ఉల్లెందుల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి ఆగుర్తి సురేష్, లీగల్ అడ్వైజర్ జంపాల విశ్వ, ఎడ్ల ఏకాంబరం, నాగవల్లి రంజిత్, మాజీ సర్పంచ్ కొండూరు వెంకన్న, ప్రముఖస్వాతంత్ర సమరయోధులు రాపర్తి యాదగిరి, లింగంపల్లి బిక్షపతి, కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల సదానందం తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



నవతెలంగాణ-గూడూరు

మండలం పరిధిలోని పలువురు రౌడీషీటర్లకు, అనుమానిత వ్యక్తులకు ఎస్ఐ రాణా ప్రతాప్ సోమవారం పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు. వారి ప్రవర్త న తీరుపై ఆరా తీశారు. వ్యక్తిత్వ పరివర్తనలో మార్పులు రావాలని సూచించా రు. ఎక్కడైన అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లయితే బాధ్యులైన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి













నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 12వ రోజు చేరుకుంది. ఈ సమ్మెకు మద్దతుగా బీఎస్పీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి తాళ్ల పెల్లి వెంకటస్వామి, మండలాధ్యక్షులు గువ్వల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పాలమాకుల ప్రశాంత్‌లు కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి ప్రారంభించారు. ఈ వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 20000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా కార్మికులు వంట వార్పుతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అ సంఘ మండల అధ్యక్షుడు యాకూబ్, సభ్యులు, గౌస్మియా, రామ్ నరసయ్య అన్ని గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయితీ సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం 12వ రోజు కొనసాగింది. ఎంపీడీఓ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించి, వాణిజ్య, వ్యాపార దుకాణాల్లో బిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీపీ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు గూడూరి భాస్కర్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా వెట్టి చాకిరి చేస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బందికి ప్రభుత్వం కనీస వేతనం అందడం లేదన్నారు. కొత్తగా మల్టీ పర్పస్ విధానంతో పంచాయితీ కార్మికులకు ఇబ్బందులు తలపెట్టారని వాపోయారు. గత 12రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సైతం సిబ్బంది సమస్యలను విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కందాలోజు రాజు, జగన్నాథం, బోసు రాజు, శ్రీనివాస్, బాలనర్సు, మేడ కోమల, కుంభం రాజు, పెంటమ్మ, లక్ష్మిరమ, స్వరూప, యాదమ్మ, శోభ, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది ఉద్యోగ భద్రత, పర్మినెంట్ చేయాలని 12వ రోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా మహబూబాబాద్ కాంగ్రెస్ నాయకులు మురళి నాయక్, పీసీసీ సభ్యులు గుగులోతు దసురు నాయక్, అంబటి మహేందర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మహ-బాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ మురళినాయక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం చెల్లించాలని, గ్రామాలలో చెత్త పేరుకుపోయి ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం కనువిప్పు కలిగి గ్రామపంచాయతీ ఉద్యోగులకు కనీస వేతన ప్రకారం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు మంగీలాల్ కనకలక్ష్మి,కట్టయ్య అనిల్ ,లావణ్య, విజయ్ కుమార్, వివిధ గ్రామాల కార్మికులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రావణ్, ఆయ్యూంఖాన్ సమ్మెకు సంఘీభావం తెలిపారు.

మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను ప్రారంభించిన అనంతరం సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో తన ప్రాణాలను లెక్కచేయకుండా గ్రామ ప్రజల ప్రాణాలే ముఖ్యమని విధులు నిర్వహించినటువంటి గ్రామపంచాయతీ కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోకపోవడం దుర్మార్గమని అన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు బెస్ట్ అవార్డులు ఇవ్వడమే కాకుండా వారి కుటుంబ పోషణ బాధ్యత కూడా ప్రభుత్వమే చూడాలని, నెల నెల జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని భీమసౌకర్యం కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు నర్సింగం, బాలు, ఉపేంద్ర, జ్యోతి, లలిత, యాకమ్మ, డి.శ్రీను, శ్రావణ్, యాకమ్మ జాన్సన్, సరిత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఐఎఫ్టీయు జిల్లా నాయకులు మంగళపల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. గత 12 రోజులుగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను సోమవారం మున్సిపల్ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. గ్రామపంచాయతీ కార్మికులు గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జేఏసీతో చర్చలు జరిపి సమస్యల పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగమూర్తి, సోమ నరసయ్య, యాకన్న, శ్రీనివాస్, రామ్ రెడ్డి, రమేష్,గౌస్, రాజు మధు, శ్రీను, నాగమ్మ, మంగమ్మ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లికుదురు : గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 12వ రోజు సమ్మె నిర్వహిస్తున్న జిపి కార్మికుల సిబ్బంది సమస్యలను పరిష్కరించని ప్రభుత్వం మనకు అవసరమా..? అని ఏఐసీసీ ఆదివాసుల విభాగం ఉపాధ్యక్షుడు తేజావత్ బెల్లయ్య నాయక్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను సత్వరమే పరిష్కరించాలని, వారికి కనీస వేతనం అమలు చేయాలని ఇన్సూరెన్స్ కల్పించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని .వారిని పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. లేనియెడల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు, గ్రామపంచాయతీ వర్కర్స్ జేఏసీ అధ్యక్షులు దర్శనం రాములు, రవి, రామన్న, బొల్లం ఎల్లయ్య, చంద్రయ్య, పరుశురాం, యాకమ్మ, పాషా, రమేష్, మధు, రాము తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె 12వ రోజు చేరుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగులు గత 40 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో నిత్యం పారిశుద్ధ్య పనులు, మంచినీటి సరఫరా తదితర అనేక పనులలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవ చేస్తున్న గ్రామపంచాయతీల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి వెంకట్ రెడ్డి, వారాల సోమరాజు, బానోతు సైదులు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పైండ్ల వెంకటరమణ, ఆరురి రాజు, ఉత్తెపు ఐలయ్య, పోరండ్ల వెంకన్న, ధరావత్ రమేష్, బెజ్జగం పరమేష్, పడమటింటి రామచంద్రు, ఎడవెల్లి సోమయ్య, మాచర్ల బిక్షపతి, చింతా రామచంద్రు, సీతారాం, జోగు సోమరాజు, చింత నరసింహ, చింత అశోక్ మోత్కూరు పరుశరాములు, ఉప్పలయ్య, కారుపోతుల శంకర్, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

గూడూరు : మండలం కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 12వ రోజువ రోజుకు చేరింది. ఈ సమ్మెకు గుండెంగ సర్పంచ్ రవిసింగ్ రాథోడ్ మద్దతు తెలిపారు. ఈ సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే ప్రభుత్వం నెరవేర్చాలని, గత 12 రోజులుగా కార్మికుల సమ్మె చేయడంతో గ్రామాలలో చెత్త చెదారం పేరుకుపోయిందని, తక్షణమే కార్మికుల సమ్మెను విరమించే విధంగా ప్రభుత్వం సన్నాహాలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ కార్మికులు పనిచేయడం వల్ల కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్నో అవార్డులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందుకున్నది. కనీసం ఈ విధంగానైనా కార్మికులను గుర్తుకు రాకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బానోత్ భాస్కర్‌లు పాల్గొన్నారు.

సుశీలమ్మకు నివాళులర్పించిన మంత్రి ఎర్రబెల్లి




నవతెలంగాణ-దేవరుప్పుల

కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైదం జోగేశ్వర్ తల్లి సుశీలమ్మ (90)శనివారం మరణించారు. మండలంలోని చిన్నమడూరు గ్రామంలో ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆమె మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్,జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు బస్వ మల్లేశ్, కొల్లూరి సోమయ్య జిల్లా యువజన నాయకులు వంగ అర్జున్,అలకుంట్ల యాదగిరి, శీల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తిలో యువతి, యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ మేళాను నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ కార్యాలయంలో ఉచిత డ్రైవింగ్ మేళాను మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూపాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పాలకుర్తిలో డ్రైవింగ్ లైసెన్స్ మేళా ను నిర్వహిస్తున్నామన్నారు. జులై 17 నుండి 31వ తేదీ వరకు 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలన్న లక్ష్యంతోనే ఈ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాలకుర్తిలోని పార్టీ కార్యాలయంలో అప్లికేషన్స్ తీసుకుంటారని, దరఖాస్తుతోపాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, టెన్త్ సర్టిఫికెట్, రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు తీసుకుని రావాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని, దరఖాస్తులు మాత్రం పాలకుర్తిలోనే ఇవ్వాలని మంత్రి తెలిపారు.

ఈనెల 21న జనగామలో విశ్వరూప మహాసభ

నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 21న జిల్లా కేంద్రంలో మహాజన సోషలిస్ట్ పార్టీ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ మండల ఇన్చార్జి జేరిపోతుల సుధాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జిల్లా నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ ఉపకులాలు 29 సంవత్సరాలుగా ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని మందకృష్ణ ఆధ్వర్యంలో జాతి బిడ్డలు పోరాటం చేస్తున్నారన్నారు.దళితుల అంతిమ లక్ష్యమైన ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధన కొరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు, ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప మహాసభ జరుగుతుందన్నారు. జనగామలో జరిగే మహాజన సోషలిస్టు పార్టీ విశ్వరూప సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లాకన్వీనర్ పైసా రాజశేఖర్, మహాజన సోషలిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు జలగం నరేష్, గ్యార వెంకన్న, సాయిలు, ఎల్లయ్య, మల్లయ్య, రాజు, రవీందర్ పాల్గొన్నారు.

సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

టీఎస్ సీపీఎస్ఈయు మండల శాఖ అధ్వర్యంలో సోమవారం స్థానిక జడ్పీహెచ్ఎస్ బయ్యారం బాలుర ఉన్నత పాఠశాల నందు అన్ని ఉపాధ్యాయ సంఘాలతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ నెల 20వ తారీకున మండలానికి పాత పెన్షన్ సాధన కై వస్తున్న సంకల్ప రథ యాత్రను విజయవంతం చేయుటంలో మద్దతు ఉంటుందని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు రవి, మండల అధ్యక్షులు భానోత్ రవీందర్ నాయక్, శ్రీకాంత్ నాయక్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గంగావత్ వెంకన్న, జి.వి రమణమ్మ, టిఎస్ టిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రామారావు, టిపిటిఎఫ్ అధ్యక్షులు ఎస్.కె. మీరా, ఏటీఎఫ్ అధ్యక్షులు గీతాపల్లి కృష్ణ పాల్గొన్నారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలి

ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సందీప్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల వలె పనిచేయాలని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగాల సందీప్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులకు పిలుపు నిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ బాధ్యురాలు హనుమాన్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్ అధ్యక్షతన మండల కేంద్రంలో గల రెడ్డి గార్డెన్‌లో సోమవారం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్‌లతో కలిసి సందీప్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికేతరులకు అవకాశం లేదని గ్రామస్థాయిలో ప్రజలను చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటేందుకు యువకులు శక్తి వంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో కనీసం ఇంటర్, డిగ్రీ కళాశాలలు లేవన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందించడంలో కళాశాలలను ఏర్పాటు చేయించడంలో మంత్రి ఎర్రబెల్లి విఫలమయ్యారని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి అంతంత మాత్రంగానే జరిగిందని, అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ఓటమి భయంతో మంత్రి దయాకర్ రావు రోజుకో సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎవరికీ దయ చూపేది లేదని, హస్తం మా నేస్తంగా ప్రతి కార్యకర్త కార్యోన్ముఖుడు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి గౌడ్, దారావత్ సురేష్ నాయక్, మాచర్ల ప్రభాకర్, జక్కుల రాం రెడ్డి, ముద్దసాని సురేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, దుడిమెట్ల యాకేష్ యాదవ్, ఉప్పాల అనిల్, బిసు హరిక్రిష్ణ, ఎండీ మహమ్మద్, తొర్రూర్ యూత్ నాయకులు అభిరామ్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, మల్లా రెడ్డి, తిరుపతి రెడ్డి, దామోదర్ రెడ్డి, సోమ నర్సయ్య, కారుపోతుల శ్రీనివాస్, చెవిటి సాధాకర్ సోమ రాజశేఖర్, భైరు భార్గవ్, గోనె మహేందర్ రెడ్డి, కుమార్ పాల్గొన్నారు.

నేరాలకు దూరంగా ఉండి పోలీసులకు సహకరించాలి



నవతెలంగాణ-గార్ల

రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎటువంటి నేరాలకు పాల్పడకుండా శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులకు సహకరించాలని ఎస్సై బానోత్ వెంకన్న అన్నారు. స్థానిక రక్షక భట నిలయంలో రౌడీ షీటర్లు, వివిధ రకాల నేరాల రికార్డు కలిగిన వ్యక్తులకు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి నేరాలకు పాల్పడిన జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు.

మాదిగల సభను విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమవరపు రవి

నవతెలంగాణ-బయ్యారం

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధన కోసం జరిగే పోరాటంలో మాదిగలంత పోరాటం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమవరపు రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోమవరపు రవి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగేపొంగు శ్రీను మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ 29 యేండ్లుగా మంద కృష్ణమాదిగ నాయకత్వంలో జరుగుతుందని, ఇప్పుడు వర్గీకరణ జరుగబోయే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్ట్ చివరి వారంలో హైదరాబాద్‌లో జరిగే మాదిగల మరో విశ్వరూప సభకు మాదిగలు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో కూడా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు తుడుం రాజేష్, సురేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహాదేవ ఆలయంలో అన్నదానం



నవతెలంగాణ-రఘునాథపల్లి

అన్నం పర బ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కంటే అన్న దానం మిన్న అని శ్రీ మహాదేవ ఆలయ కమిటీ చైర్మన్ ప్రముఖ వ్యాపారవేత్త కూరెళ్ళ ఉపేందర్ గుప్తా రేణుక దంపతులు అన్నారు. సోమవారం అమావాస్యను పురస్కరించుకొని కీర్తిశేషులు గందె బుచ్చయ్య విజయలక్ష్మి వారి స్మారక పురస్కారం వారి కుమారుడు శ్రావణ్ కుమార్ మంజుల దంపతుల నేపథ్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు దాతల సహకారంతో అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. అన్నదాతలకు ఆర్థిక సాయం అందజేసిన దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పిండిపోలు శ్రీనివాస్ శర్మ కూరెళ్ళ వేద కుమార్, వినయ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అగర్వాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం



నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అవుతాపురం గ్రామంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర గోశాల కార్యవర్గ సభ్యులు కిరణ్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప దన్నారు. ఈనెల 20న మహేష్ అగర్వాల్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, జనగాం జిల్లా అధ్యక్షుడు గణేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు యాకు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు భాస్కర్, వివిధ గోశాలల ప్రతినిధులు అశోక్, దేవేందర్, రమేష్, నరేష్, చందులాల్, సుమన్, అజ్మీర్ రవి పాల్గొన్నారు.

లయన్స్ సేవా సంస్థ విస్తరించాలి : లయన్ కన్న

నవతెలంగాణ-జనగామ

సమాజంలోని అవసరార్థులను అవసర సమయములో ఆదుకునే లయన్స్ సేవా సంస్థ గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలనీ, సేవా తత్పరత గల స్థితిమంతులైన పౌరులు ఈ సంస్థలో చేరాలని 320ఎఫ్ తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ మల్టిపుల్ సంయుక్త కార్యదర్శి లయన్ కన్న పరశురాములు కోరారు. ఆదివారం రాత్రి రమాదేవి ఫంక్షన్ హాల్‌లో జరిగిన లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ 33వ కార్యవర్గం, లయన్స్ క్లబ్ జనగామ పెరల్స్, లయన్స్ క్లబ్ జనగామ సెంట్రల్ చార్టర్ కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆబాద్ క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కన్న పరశురాములు మాట్లాడుదారు. నూతన కార్యవర్గం సభ్యులచేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులు ప్రత్యేకించి కార్యనిర్వహకులైన అధ్యక్ష కార్యదర్శి కోశాధికారిల భాధ్యలను క్షుణ్ణంగా వివరించారు.ఆబాద్‌క్లబ్ అధ్యక్షునిగా శ్రీభాశ్యం రఘు, కార్యదర్శిగా పాశం శ్రీశైలం, కోశాధికారిగా వడిషర్ల ప్రవీణ్ కుమార్, పెరల్స్ క్లబ్ అధ్యక్షునిగా వి.వివేకానంద రావు, కార్యదర్శిగా సి.సాయినికేతన్ రెడ్డి, కోశాధికారిగా ఎం. అభిరామ్, సెంట్రల్ క్లబ్ అధ్యక్షునిగా బైరగోనీ శ్రీనివాస్, కార్యదర్శిగా రాసాల బాలరాజు, కోషాధికారిగా అవ్వారు విజయకుమార్, బోర్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆగస్టు 2న జరుగనున్న 8వ జిల్లా క్యాబినేట్ ప్రమాణ స్వీకారోత్సవం వేడుక బ్రోచరును ఈ సమావేశంలో ఆవిష్కరించారు. జిల్లా క్యాబినేట్ కార్యదర్శి సిహెచ్ వేంకట రమణారెడ్డి మాట్లాడుతూ క్లబ్‌లు దత్తత చేసుకున్న గ్రామాలలో చేపట్టవలసిన కార్యక్రమాలు, జూలై నెలలో చేయవలసిన పనుల గురించి వివరించారు. నూతన కార్యవర్గాలను అభినందిస్తూ జిల్లా జిఎస్‌టి కోఆర్డినేటర్ వి.ప్రసాద రావు, జోన్ చైర్మన్ పి.వెంకట్ రెడ్డి, పుర ప్రముఖులు శ్రీభాష్యం శేషాద్రి, జిల్లా నాయకులు పి.జయపాల్ రావు, పెద్ది వెంకట నారాయణ గౌడ్, చిర్ర ఉపేందర్ రెడ్డి, ఎస్.రవీందర్, ఏ.ప్రభాకర రావు, మార్గం ప్రభాకర్, జి. ప్రమోద్కుమార్, క్రిష్ణ జీవన్ బజాజ్, గట్టు రాధాకృష్ణ, రెనుకుంట క్రిష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

• ప్రభుత్వ నిర్లక్ష్యంపై పల్లెల్లో ఆగ్రహం • న్యాయమైన సమస్యల పరిష్కారానికై కార్మికుల డిమాండ్ • చోద్యం చూస్తున్న యంత్రాంగం

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

అసలే వానాకాలం, దీనికితోడు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలెక్కువ. ఆపై రోడ్లపై చెత్తాచెదారం మోపు. దీంతో గ్రామంలోని ఎక్కడికక్కడ పారిశుద్ధ్యం పేరుకుపోవడంతో పందులు, కుక్కలు, పశువులు స్వైర్య విహారం చేయడంతో నడిరోడ్డుపైకి చేరుతున్న చెత్తాచెదారం, మురుగు కాలువల దుర్గంధంతోపాటు వర్షపు నీరంతా రోడ్లపై చేరుతోంది. ఇవన్నీ సమస్యలు తలెత్తడానికి గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె ప్రధాన కారణంగా నిలిచింది. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెతో సమ్మెతో సమస్యలు రెట్టింపయ్యాయి. స్వచ్ఛ భారత్, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు పేరుకే పరిమితమయ్యాయి. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో హంగామా చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జరిమానాలు విధించి నిధులు రాబట్టుకునేందుకు ప్రాధాన్యమిచ్చాయి.రోడ్లపై చెత్త పారేస్తే జరిమానాలు విధిస్తామని చెప్పుకొచ్చిన పంచాయితీ యంత్రాంగాలు పెద్దఎత్తున పేరుకుపోయిన చెత్తా చెదారంను తొలగించడంతో చేష్టలుడిగి చూస్తున్నాయి.

పేరుకే డాంభికం... పనితీరులో అధ్వాన్నం

ప్రభుత్వ పథకాల అమలులో ముందున్నామంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో నిమగ్నమయ్యామంటూ గొప్పలు చెప్పుకునే పంచాయతీ పాలకవర్గాలు పని దగ్గరకు వచ్చేసరికి అధ్వాన్నంగా తయారయ్యాయి. పెద్ద,చిన్న పంచాయతీలు అనే తేడా లేకుండా అన్నీ ఒకేగాడిన చేరాయి. నెక్కొండ మండల కేంద్రంతో సహా పల్లెలు, తండాల్లోను ఇదే పరిస్థితి. కోట్లలో ఆదాయం. లక్షల్లో నిధులు ఖర్చు చేస్తున్న నెక్కొండ గ్రామ పంచాయతీలోను పారిశుధ్య నిర్వాహణకు పకడ్బందీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. శిథిలమైన సైడ్ డ్రైనేజీలు, తడి, పోడిచెత్తను వేరువేరుగా సేకరించేందుకు ఓసారి మొక్కుబడిగా బుట్టలు అందించి చేతులు దులుపుకోవడంతో ఇళ్లలోని చెత్తంతా రోడ్లపై, కాలువల్లో చేరుతోంది.

ప్రతిరోజు వీటిని ఇళ్లనుంచి సేకరించి డంపింగ్ యార్డుకు తరలించే కార్యక్రమం సజావుగా సాగడంలేదు. అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని డాంబికంగా చెబుతున్న మండల కేంద్రంలోని పలు వీధుల్లో రోడ్లపై గుంతలు ఏర్పడి ఎక్కడి నీరు అక్కడే నిలబడి దుర్గంధం వస్తోంది. దోమలకు ఆవాలకు మారాయి. శిథిలమైన కాల్వలు, రోడ్లకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరగడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. ప్రధాన రోడ్ల వెంబడి నిర్మించిన నాలుగైదు కాల్వలు మినహా మిగిలిన చోట్లలో మురుగు నీరు సాఫీగా సాగిపోయే పరిస్థితులు లేవు. పంచాయతీ సిబ్బందికి పనిభారం అధికమవ్వడంతో రోజుల తరబడి వీధులు, కాల్వలను శుభ్రం చేసే పరిస్థితి లేకుండా పోతోంది. పెరుగుతున్న జనాభా, అవసరాలు, ఆదాయ వనరులను పరిగణలోకి తీసుకుని అదనపు సిబ్బందిని నియమించుకుని పెరుగుతున్న సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని స్పృహా పంచాయతీ అధికారులు, పాలకవర్గంలో మచ్చుకైన కానరావడం లేదని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

మండల కేంద్రంలో ఈ పరిస్థితులుంటే ఇక గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తండాలు, ఆవాస ప్రాంతాల్లో పారిశుధ్యం పరిస్థితులు చెప్పనక్కరలేదు. ఎక్కడికక్కడే చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధంను వెదజల్లుతున్నాయి. గ్రామాల్లో



పారిశుధ్యం లోపించడంతో సీజనల్ వ్యాధుల భారినపడే అవకాశముండడంతో ప్రజలుభయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా పాలకవర్గాలు చోరవచూపి పారిశుద్ధ్యంను మెరుగుపర్చాలని, ప్రభుత్వం జీపీకార్మికుల సమస్యలను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

వేధింపులు, వెట్టిచాకిరితో కార్మికుల ఉక్కిరి బిక్కిరి...

అరకోర వేతనాలతో అందుతున్న వేతనాలతో కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రోజురోజుకు వీధివీధిన పారిశుద్ధ్యం పేరుకుపోతున్న తదనుగుణంగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టకుండా తమను వేధిస్తుందని కార్మికులు వాపోతున్నారు. గ్రామపంచాయతీలకు ఆదారం పెరుగుతున్న తమబాగోగులను పట్టించుకోక పనిభారంపై ప్రశ్నిస్తే వేధింపులకు గురిచేస్తున్నారని కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. వేతనాలను పెంచాలని, వసతులు కల్పించాలని , సమ్మెలు, ఆందోళనకు దిగినప్పుడల్లా హామీలిస్తు తర్వాత ముఖం చాటేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మల్టీపర్పస్ విధానంతో ఇటీవల తోపనపల్లి గ్రామంలో కారోబార్ బండారి వెంకటేశ్వర్లును ట్రాక్టర్ డ్రైవర్ వెళ్లాలని ఆదేశించడతో ట్రాక్టర్ ట్యాంకర్ బోల్తాపడిన క్రమంలో దూకి కొద్దిపాటి సమయంలో ప్రాణాపాయంనుంచి బయటపడ్డాడు. అలాగే పలు గ్రామాల్లో హరితహారంలో మొక్కలకు నీళు పోసేందుకు సిబ్బంది ట్రాక్టర్ ట్యాంకర్ నడుపుతూ చెరువుల్లో పడిపోయిన, రోడ్ల వెంబడి కందకాల్లో పడిపోయిన ఘటనలున్నాయి. ఇదంతా నైపుణ్యంలేని సిబ్బందితో నిర్బదంగా విధులకు పురమాయించడంతోనే జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. దశాబ్దాలుగా సమ్మెలు, ధర్నాలు చేపట్టిన కార్మికుల కష్టాలకు మాత్రం ఫలితం దక్కడంలేదు. ఏళ్లకాలంగా చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరి బానిసలుగా కార్మికులు జీవితాలను వెల్లదీస్తున్నారు. ఉమ్మడి రాష్ట్ర నుంచి మొదటి తెలంగాణ ఏర్పడ్డాక కూడా కార్మికుల కష్టాలు కడతేరడంలేదు. ఏళ్ల కాలంగా ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన గ్రామపంచాయతీ కార్మికుల తలరాతలు మాత్రం మారడంలేదు. కొన్నేళ్లుగా జీపీ కార్మికులు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, 8గంటల పనివిధానం, ప్రమాద భీమా తదితర అంశాలపై పోరాటం చేస్తూనే ఉన్నారు. పండుగలోచ్చిన, ప్రభుత్వ కార్యక్రమాలైన, అంటువ్యాధులైన ముందుండి పనులు చేసే కార్మికులను మాత్రం ప్రభుత్వాల్లో పట్టించుకున్ననాథుడే కరువయ్యాడు.

ఆదివారం సెలవులుండవు, ఆరోగ్యం సుస్తిచేసిన సెలవు తీసుకోకున్నా కార్మికులు తమ విధులు నిర్వహిస్తూనే ఉంటున్నారు. ఒక్కరోజు విధులు హాజరు కాకాపోతే కార్యదర్శినుంచి మొదలుకుని సర్పంచ్, వార్డు సభ్యులు కార్మికులను తొలగించాలనే డిమాండ్‌తో కార్మికులపై పెత్తనం సాగిస్తున్న దాఖలాలున్నాయి. ముఖ్యమంత్రి స్వయంగా హామిలిచ్చిన జీవో అమలు మాత్రం నోచుకోకపోవడం గమనార్హం. దళితులనే వివక్షతతో, కార్మికుడు కాలువలో పడి చనిపోయిన ప్రభుత్వం, పాలన యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కనీస వేతనంతోపాటు,ప్రమాద బీమా, నిర్ణిత పనివిధానం, ఇతర సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మె విరమించబోమని కార్మికులు గత 9 రోజులుగా పట్టుబట్టి కూర్చుకున్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారమైతేనే విధులకు హాజరవుతామనే డిమాండ్‌తో కార్మికులు చెబుతున్నారు. దీంతో గ్రామాల్లో, ఆవాస ప్రాంతాల్లో, గిరిజనతండాల్లో ప్రజలకు నానా ఇబ్బందులు తలెత్తుతుండడంతో ఇబ్బందులు తీర్చే మార్గాలు కానరావడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలను పరిష్కరించి గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారంను, పారిశుధ్యంను తక్షణం తొలగించాలని, లేనిక్రమంలో ప్రజలు సీజనల్ వ్యాధులతోపాటు మరికొత్త వ్యాధులు బారినపడే పరిస్థితులున్నాయని ప్రజలు చెబుతున్నారు.

న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి : ఈదునూరి వెంకన్న, సీపీఎం మండల కార్యదర్శి



గత తొమ్మిది రోజులు నిరవధిక సమ్మె చేసుకున్న గ్రామపంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణం నెరవేర్చాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంకు అధికార యంత్రాంగం ప్రభుత్వంతో చర్చించి తక్షణం పరిష్కారమార్గం చూపాలి.

8 గంటల పని విధానం అమలే ధ్యేయం: చాగంటి వెంకటయ్య, జీపి యూనియన్ రాష్ట్ర జెఏసీ కన్వీనర్



గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వెంటనే కనీస వేతనం రూ.19వేలు అమలు చేయాలి. సిబ్బందిని పర్మినెంట్ చేయడంతోపాటు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సమాన వేతనాలు అమలుజేయాలి. ప్రతి గ్రామ పంచాయతీలో 8గంటల పనివిధానం అమల్లోకి తెవాలి. పిఆర్‌సి అమలు చేయాలని, జీఓ నెం. 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి. కారోబార్, బిల్ కలెక్టర్లలను సహాయ కార్యదర్శులుగా నియమించాలి. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా, గ్రాట్యుటీ, గుర్తింపు కార్డులివ్వాలి.

మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి : భూక్య నరేష్, జీపీ కార్మిక యూనియన్ అధ్యక్షులు



జీఓ నెం. 51ని సవరించి తక్షణమే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. పాత కేటగిరీలన్నింటిని కొనసాగిస్తూ, ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారంతోపాటు ఇన్సరెన్స్ అమలు చేయాలి. కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కొడ్‌లను రద్దుచేసి కార్మిక చట్టాలను అమలు చేయాలి. కార్మికులందరికి సమాన వేతనాలివ్వడంతోపాటు వయస్సుపైబడిన వారి ఇంటిలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వడం, యూనిఫామ్స్, బూట్లు అందించాలి.

సమ్మెతో పేరుకుపోయిన పారిశుధ్యం : తెలంగాణ శ్రీనివాస్‌నాయక్, నక్కలగుట్టతండా- నాగారం



గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే గ్రామాల్లో పారిశుద్ధ్యం ఎక్కడికక్కడ పేరుకుపోయింది. అధికారులు సైతం స్పందించకపోవడం తో ప్రజలు విష జ్వరాలు, వ్యాధులు బారినపడే అవకాశాలున్నాయి. తక్షణం ప్రత్యామ్నాయ మార్గాలు చూపడంతోపాటు ప్రభుత్వం జీపీ కార్మికులు సమస్యలను పరిష్కరించాలి.

తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : మాదాసు అనంతలక్ష్మీరవి, సర్పంచ్-అలంఖానిపేట



మా గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మెతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో చెత్తాచెదారంతో, వర్షంనీటితో మురుగు కాలువలనుంచి వాసన వస్తోంది. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వ తీర్చి సిబ్బంది విధుల్లోకి హాజరయ్యేలా ప్రభుత్వం, అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి. ప్రత్యామ్నాయ మార్గాలు చూపకపోతే ప్రజలకు ఇబ్బందులు తప్పేలాలేవు.

గంగదేవిపల్లిని సందర్శించిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-సంగెం



జాతీయ ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లి గ్రామాన్ని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ సోమవారం సందర్శించారు.గంగదేవిపల్లి సర్పంచ్ గోనె మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా జాతీయ ఆదర్శ గ్రామాలు ఎన్ని ఉన్నాయి ? అవి ఎలా జాతీయ ఆదర్శ గ్రామాలుగా మారాయో తెలుసుకునేందుకు ముంబై ఇన్వర్ సిటీలో పిహెచ్ డి చేసున్నట్లు తెలిపారు. జాతీయ ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లిలో గ్రామ ప్రజల,మహిళల భాగస్వామ్యంతో 27 కమిటీలు వేసుకుని గ్రామాన్ని అభివద్ధి చేస్తూ మొత్తం 26 అవార్డులు తీసుకోవడం అభినందనీయం అన్నారు.ఈ గ్రామ ప్రజల ఆదరాభిమానాలకు ముగ్దుడనయ్యానన్నాడు. అనంతరం గ్రామ అభివద్ధిని చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోనె మల్లారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీలత,ప్రజ సమస్యల పరిష్కార కమిటీ కార్యదర్శి గోనె ఐలయ్య, 27 కమిటీల అధ్యక్షులు మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి,మంచినీటి నిర్వహణ కమిటీ అధ్యక్షులు గోనెకుమారస్వామి,కార్యదర్శి పెండ్లి కోంరెల్లి, వివిఓ పెండ్లి జనార్ధన్,విఓ అధ్యక్షులు గోనె శ్రీదేవి,మహిళలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్‌రూమ్ మంజూరు పత్రాలు అందించిన చల్లా

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



పరకాల పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డువిస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి సోమవారం చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని వారి స్వగహంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల మంజూరు పట్టాలను స్థానిక లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృ ద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సిఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని పేర్కొ న్నారు. నియోజకవర్గంలో అభివద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రభుత్వం అందించే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మంజూరు చేసినట్లు వారు తెలిపారు.

దాదాపు అన్ని ఇండ్లనిర్మాణాలు కూడా పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు.ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.